ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H. 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12/228

Telephone 4343

సంపుటి 9 : సంచిక 108 విజయవాడ, అక్టోబరు 19, 1968 శనివారం 6 పేజీలు : 12 పైసలు



"ది తెలుగు సాహిత్య క్రాస్‌వర్డ్ పజిల్స్ వరంగల్.

కీ సొల్యూషన్ పజిల్ నెం. 2.

అడ్డము : 1. అక్బరు రాజు 4 మేషము 8 జన 9 వెలి 10. తడిగ 11. పోరు 14. కవులు 16. ముళ్ళయుతి 18. రక్ష 20. ముతరాచ 21. విషము 24. నుది 25. ఈక్షిక 26. చిఱునవ్వు 27. బాలుడు.

నిలువు : 2. దుమ 3. రాయసము 5. ముసలి 6. ప్రీతి 7. నితలము 9 వెరువు 11. పోక 12 జ్యోతి 13. ఖరము 15 బుద్ధు 17. యశము 19. తీరము 21. విరించి 22. క్రీడి 23. నికము 24. నువ్వు 25. ఈరు

పాటన్ టాంకుల కొనుగోలులో కరాచీకి అమెరికా సహాయం

"వాషింగ్టన్ పోస్టు" పత్రిక ప్రకటన

పాకిస్తాన్‌కు ఆయుధాల విక్రయానికి ఇటలీ మున్నగు దేశాల విముఖత

వాషింగ్టన్, అక్టోబరు 18—

ఇండియాకు వ్యతిరేకంగా తన సైనిక శక్తిని పటిష్ఠం చేసుకొనడానికి విదేశాల నుంచి రెండు వందల అమెరికన్, పాటన్ టాంకులను కొనుగోలు చేయడంలో పాకిస్తాన్‌కు తోడ్పడడానికి అమెరికా ప్రయత్నిస్తున్నటు "వాషింగ్టన్ పోస్టు" పత్రిక నిన్న ప్రకటించింది

1965 ఆగస్టులో కాశ్మీర్ యుద్ధం జరిగిన తర్వాత ఇండియా పాకిస్తాన్‌లు రెండింటికి సరాసరి ఆయుధ సహాయం చేయడాన్ని అమెరికా నిలుపుదల చేసింది.

పాకిస్తాన్‌లో అమెరికా రాయబారి బెంజమిన్ ఓలెర్డ్ పాకిస్తాన్‌కు పాటన్ టాంకులను అమ్మవలసిందిగా కొన్ని విదేశాలను ప్రోత్సహిస్తున్నట్టు వాషింగ్టన్ పోస్టు వెల్లడించింది

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి అర్షద్ హుస్సేన్ క్రిందటివారంలో ఇక్కడ అమెరికా ఉపవిదేశాంగ మంత్రి నికోలస్ కట్జెన్‌బాక్‌తో చర్చలు జరిపినప్పుడు ఈ సమస్య కూడా ప్రస్తావనకు వచ్చింది.

ఈ వార్తపై అమెరికా విదేశాంగ శాఖ ఇంతవరకు ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

సోవియెట్ యూనియన్ నుంచి ఇండియా టాంకులను సేకరిస్తున్న దృష్ట్యా బలిమత్వాన్ని పునరుద్ధరించడం అమెరికా బాధ్యత అని వాషింగ్టన్ వర్గాలు అభిప్రాయపడుతున్నట్టు ఈ పత్రిక తెలియజేసింది.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధసహాయం చేయకపోతే సోవియెట్ యూనియన్ లేదా చైనా దానికి సహాయం చేయడం తప్పదని అమెరికా రాయబారి శ్రీ డమ్‌లెర్డ్ వాదిస్తున్నారు.

ఈ సంవత్సరారంభంలో అమెరికన్ పాటన్ టాంకులను పాకిస్తాన్‌కు ఇటలీ అమ్మజూపినప్పుడు అమెరికా ఎట్టి అభ్యంతరం చెప్పలేదు.

అయితే, పాటన్ టాంకుల విల్వలను కలిగివున్న ఇటలీతోపాటు, బెల్జియం, ఇరాన్ ఎత్తిమ జర్మనీ దేశాలు వివిధ కారణాల దృష్ట్యా పాకిస్తాన్‌కు ఆయుధాలను విక్రయించి చిక్కులను తెచ్చిపెట్టుకొనడానికి సుముఖంగా లేనట్టు తెలుస్తున్నది.

మొన్న న్యూయార్క్‌లోని జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగించిన భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి సమితి కార్యదర్శి ఊథాంట్ స్వాగతం చెప్పినప్పటి చిత్రం

ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వుల ఉపసంహరణ

—కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—

సెప్టెంబర్ 19 సమ్మెలో పాల్గొన్న సుమారు 48 వేల మంది తాత్కాలిక ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగిస్తూ జారీ చేసిన "నోటీసుల"ను ఉపసంహరించుకొనాలని కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించినట్టు తెలుస్తున్నది

అయితే సమ్మెలో పాల్గొన్న శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు తమ లోగడ సర్వీసు వల్ల సిద్ధించే ప్రయోజనాలను కోల్పోవాలని మంత్రివర్గం తీర్మానించింది

ఉద్యోగుల ప్రవర్తనను అయిదేళ్ళ పాటు పరిశీలించిన పిదప సర్వీసులో వచ్చిన అంతరాయాన్ని తొలగించవచ్చు.

నెల జీతమిచ్చి, ఇప్పటికే తొలగించిన తాత్కాలిక ఉద్యోగులకు సంబంధించి ఉద్యోగాలలో తిరిగి నియమించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొనడానికి వారికి అవకాశమివ్వాలని కూడా మంత్రి వర్గం నిర్ణయించింది.

ప్రధానికి శ్రీ డాంగే ప్రభృతుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—వివిధ శాఖల పనిమానులుగా జరగడానికి వీలుగా కేంద్రప్రభుత్వ ఉద్యోగులపై ప్రతీకార చర్యలను నిలిపివేస్తూ సత్వరమే నిర్ణయం గైకొనాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ భూపేష్ గుప్తాలు కోరినట్టు తెలుస్తున్నది.

గుర్తింపు రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంస్థలను తిరిగి గుర్తించాలని కూడా వారు కోరినట్టు తెలుస్తున్నది.

చైనాలో అణు శాస్త్రవేత్తల అరెస్టు

న్యూఢిల్లీ, అక్టోబ 18 — విదేశ గ్రంథాలపైన ఎక్కువ ఆధారపడినారని, తదితర విద్రోహ చర్యలకు పాల్పడినారన్న ఆరోపణలపై చైనాలో అయిదుగురు శాస్త్రవేత్తలను అరెస్టు చేసినట్టు రెడ్‌గార్డు పత్రిక విన్న వెల్లడించింది.

అరెస్టు అయినవారిలో చైనా అణుశక్తి సంస్థ డైరెక్టర్ చెన్ జాన్‌చియాంగ్, చైనా అణుశక్తి కార్యక్రమాల ప్రధాన నిర్వహణాధికారి వాంగ్‌కన్‌చాంగ్, మాథమెటిక్స్ సంస్థ డైరెక్టర్ హువాల్ కెంగ్, చైనా సైన్స్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ దేషెమెంగ్, సైన్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి టజున్ షింగ్‌లు అరెస్టు అయిన వారిలో వున్నారు.

యూరప్, అమెరికా, సోవియెట్ యూనియన్‌లలో విద్యనభ్యసించిన ముగ్గురు అణుశాస్త్రజ్ఞులు కూడా అరెస్టు అయిన వారిలో వున్నారు

ఈ శాస్త్రజ్ఞులు విదేశ పాశ్చాత్య గ్రంథాలు, సంపదాయాలపై ఎక్కువ ఆధారపడిడం చైనా అధికారులను ఆందోళన కలిగించింది.

చైనాలో ఇటీవల శాస్త్రీయ, సాంకేతిక శిక్షణ పనుల పరిశీలన పరిశీలనం శాస్త్రవేత్తల సమీక్ష కార్యక్రమం ప్రారంభమైనదని అనుకుంటున్నారు.

లోకంతీరు

తండ్రీ కొడుకులిద్దరూ కలబడుతున్నారు ఏమిటి ?

స్టేషనుకు వెళ్ళాలట! ఒకటే టికాల సర్టిఫికెటు వుందట

యువకుని హత్య

నీలాపూర్, అక్టోబరు 18— ఇక్కడికి నాలుగు మైళ్ళ దూరంలో తొర్రి గ్రామం వద్ద పొలంలో పైరుకు కాపలాకాస్తున్న ఒక రైతు యువకుని అయిదుగురు దుండగులు గొడ్డళ్ళతో మోది హత్య కావించినట్టు పోలీసు వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ సందర్భంగా పోలీసులు కొందరిని అరెస్టు చేశారు దర్యాప్తు కొనసాగుతున్నది.

70 వేల టన్నుల ఆస్ట్రేలియా గోధుమ

ఇండియాకు కానుకగా సప్లయికి నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—

ఆస్ట్రేలియా మూడు కోట్ల రూపాయల విలువగల 70,000 టన్నుల గోధుమను ఇండియాకు కానుకగా పంపుతున్నది.

ఈ గోధుమ నౌకలద్వారా వెంటనే సరఫరా అవుతాయి. వాటికి ఇండియా ప్రభుత్వం డబ్బు చెల్లించవలసిన అవసరం వుండదు. కాని, వాటి విలువతో సమానమైనంత విధిని ఇండియాలో అభివృద్ధి పథకాలపై వినియోగించవలసి వుంటుంది.

ఈ కానుకకు సంబంధించిన అధికార పత్రాలను నేడిక్కడ ఆస్ట్రేలియా హైకమీషనర్ సర్ ఆర్థర్ టాంగే, ఆర్థిక మంత్రిత్వ శాఖలో ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ ఐ. జి. పటేల్ పరస్పరం అందజేసికొన్నారు.

ఆస్ట్రేలియా 1965 నుంచి ఇండియాకు నాల్గుసార్లు గోధుమను ఇదే విధంగా సరఫరా చేసింది. వాటి మొత్తం విలువ దాదాపు 29.5 కోట రూపాయలు కొత్త గ్రాంటును కలుపుకొన్న పక్షంలో ఆస్ట్రేలియా నుంచి ఇండియాకు సహాయంగా లభించిన మొత్తం గోధుమ విలువ 65.7 కోట రూపాయలు కాగలదు.

వ్యవసాయరంగంలో ఇండియా సాధించిన పురోభివృద్ధిని ప్రశంసిస్తూ, ఇండియాకు సహాయాన్ని అందజేయ గల్గుతున్నందుకు తమ దేశం సంతోషిస్తున్నదని సర్ ఆర్థర్ అభిప్రాయపడినారు.

ఆస్ట్రేలియా సకాలంలో ఉదారంగా సహాయం చేస్తున్నందుకు డాక్టర్ పటేల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్రంలో భూగర్భ జలాల సర్వే

పథ్నాలుగు డివిజన్లు రప్పించినట్టు శ్రీ కరుణాకరన్ వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 18— రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాలలో మంచినీటి వనరులను కనుగొనే నిమిత్తం దక్షిణ ప్రాంతంలో వున్న పదిహేను భూగర్భ జల విభుల సర్వే డివిజన్లలో పథ్నాలుగింటిని ఆంధ్ర ప్రాంతానికి తరలించబడినాయి

రాష్ట్రంలో భూగర్భ జలాల ఉపరితల కనుగొనే నిమిత్తం నాగపూర్, కలకత్తా, జైపూర్ ప్రాంతాల నుంచి మరి మూడు బృందాలను పిలిపించు తున్నట్టు భూగర్భ పరిశోధన శాఖ దక్షిణ ప్రాంతం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ వి. కరుణాకరన్ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

కర్నూలు, నల్లగొండ, మహబూబ్ నగర, చిత్తూరు జిల్లాలలో వంద గ్రామాలలో ఈ బృందాలు సర్వే జరిపాయని ఆయన చెప్పారు.

నీటికి భూగర్భ జలాల ఉపరితల కనుగొనడానికే తమ శాఖ విధి పరిమితమైవున్న గోట్టపు వాపులను త్రవ్వకం కూడా చేపట్టినట్టు శ్రీ కరుణాకరన్ అన్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 18— మొన్న రాత్రి ఇక్కడ రవీంద్ర భారతిలో శ్రీ రారా శాస్త్రి నాట్యావధానం చేశారు

ఇటువంటి కార్యక్రమం హైదరాబాద్‌లో జరగడం ఇదే ప్రథమం.

చైనాలో శిక్షణ పొందిన నాగవిద్రోహులు

తిరిగిదేశంలో ప్రవేశించడానికి అనుమతించబోమని పావో ప్రకటన

ఇంఫాల్, అక్టోబర్ 18— చైనాలో శిక్షణపొందిన నాగ విద్రోహులు తిరిగి నాగభూమిలో ప్రవేశించడానికి అనుమతించబోమని "నాగభూమి సైనిక ప్రభుత్వం" "బ్రిగేడియర్" ఎం. హెచ్. పావో నిన్నొక ఇంటర్వ్యూలో చెప్పారు.

తమ ప్రభుత్వం వ్యవస్థాపకుడు స్వర్గీయ జనరల్ కైటో విధించిన విధానాన్ని అనుసరించగలదని, చైనా అనుకూల వర్గాలకు నాగభూమిలో స్థానం వుండబోదని ఆయన చెప్పారు.

ఫెడరల్ నాగ సైన్యానికి చెందిన విద్రోహుల కార్యకలాపాలను గురించి ప్రస్తావిస్తూ వారు తమ ఆయుధాలను అమాయక లైన ప్రజలపై వినియోగిస్తున్నారని పావో అన్నారు

రాజోలి బండ హెడ్ వర్క్స్ సమస్య

ఆధిపత్యం ఇతరులకు బదిలీ చేసేది లేదని

మైసూరు ముఖ్యమంత్రి వెల్లడి

బెంగుళూరు, అక్టోబరు 18— రాజోలి బండ రిజర్వాయర్ హెడ్ వర్క్స్ యాజమాన్యం ఆంధ్రప్రదేశ్‌కుగాని లేక కేంద్ర ప్రభుత్వానికిగాని మార్చివేసే సమస్యే లేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

ఆ రిజర్వాయరు హెడ్‌వర్క్స్ మైసూరులో వున్నాయి. కాని ఆ రిజర్వాయరు పరిధిలో 99 శాతం ప్రయోజనాలు ఆంధ్రప్రదేశ్ పొందుతున్నది.

హెడ్‌వర్క్స్ యాజమాన్యం కేంద్రం తీసుకోవడంగాని లేక ఆంధ్ర ప్రభుత్వానికి గాని అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టువచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విషయం తెలియజేశారు.

రిజర్వాయరునుంచి ఆంధ్రప్రదేశ్ నీటిని తనుకుంటున్నది.. అటువంటప్పుడు హెడ్ వర్క్స్ యాజమాన్యం తమకు బదిలీచేయాలని ఆంధ్రప్రభుత్వం ఎందుకు కోరుతున్నదో తనకు అర్థం కావడంలేదని ఆయన అన్నారు.

కృష్ణా—గోదావరి నదీజలాల వివాదాన్ని మధ్యవర్తి తీర్పుకు వదిలివేయడం కుదర్యాలు తీసుకోవలసిందని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి కేంద్ర ఇరిగేషన్ శాఖ మంత్రిని కోరినట్టు కూడా శ్రీ పాటిల్ తెలియజేశారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి విదేశ పర్యటన

హైదరాబాద్, అక్టోబరు 18 — ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి విదేశాలలో మూడువారాలు పర్యటించే నిమిత్తం నేడిక్కడ నుంచి ఢిల్లీ వెళ్ళారు.

ఆయన బ్రిటన్, అమెరికా, ఇటలీ, మరి కొన్ని దేశాలలో పర్యటించి నవంబర్ 11వ తేదీన స్వదేశం తిరిగి వస్తారు.

విజయవాడవద్ద మరి 8,00,000 మంది పుష్కర స్నానాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, అక్టోబర్ 18—

కృష్ణా పుష్కరం ఏడవ రోజున కృష్ణానదిలో ఎనిమిది లక్షల యాత్రికులు ఇక్కడ స్నానాలు చేశారు.

పుష్కరంఘాట్ వద్ద అయిదు లక్షలు, దుర్గాఘాట్ వద్ద రెండు లక్షల ఇరువది అయిదువేలు, బంగారా ఘాట్ వద్ద 75 వేల మంది యాత్రికులు స్నానాలుచేసి విత్త విధులను నిర్వహించారు.

విన్న, నేడు దశమి ఏకాదశి తిథులు రావడంవల్ల లక్షలాది యాత్రికులు కృష్ణలో స్నానాలు చేశారు.

స్నానఘట్టాలవద్ద 27 మంది బాంబాలీకులు తప్పిపోగా రక్షకభటులు వారి జాడలు తెలుసికొని తలిదండ్రులకు వప్పగించారు.

కృష్ణలంక స్నానాల రేవు

కృష్ణానదికి వరదలు తగ్గడంవల్ల కృష్ణలంకలో బంగారా ఘాట్ వద్ద మేట వేసింది. విన్నటి రోజున అక్కడ నిల్వవున్న నీటిలోనే యాత్రికులు స్నానం చేశారు.

ఆ స్నానఘట్టానికి కృష్ణానదినుంచి నీరు సరఫరా చేయుటకు విన్నటి రోజున ప్రత్యేకంగా ఒక కాల్వను త్రవ్వారు. కాని నీరు ప్రవహించలేదు.

నేటి ఉదయం బంగారాఘాట్‌లో నిల్వ నీరు లో కొందరు స్నానాలు చేశారు. కొందరు నిల్వ నీరులో స్నానంచేయుటకు వ్యతిరేకించి, అక్కడకు ఫర్లాంగు దూరంలో వున్న మొహిద్దీన్ తోట ప్రక్కన వేలాది జనం స్నానాలు చేశారు. ఈ వార్త పోలీసు అధికారులకు తెలిసి అక్కడ స్నానాలు చేయకుండా అవు చేశారు.

బంగారా ఘాట్ వద్ద నెలకొల్పబడిన స్నానాల రేవును రేపటి నుంచి వదిలి వి ఇసుక మేట ముందుకు మార్చే ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇసుక మేటమీదకు యాత్రికులు వెళ్ళేందుకు మెట్లువద్ద నుంచి ఒక వంతెనను నిర్మిస్తున్నారు. ఆ వంతెన మీద నుంచి యాత్రికులు నదిలోని ఇసుకమేట మీదకు వెళ్ళి అక్కడవున్న కృష్ణ నీటిలో యాత్రికులు స్నానాలు చేయవలసివుంటుంది.

యాత్రికులు మొహిద్దీన్ తోటవైపుకు వెళ్ళకుండా పోలీసులను కావలా పెట్టారు.

ట్రాఫిక్ ప్రమాదాలు

నేటిఉదయం 6.30, ఏడు గంటలమధ్య పాతవంతెనపై నెంబరు మూరు నీటీబస్సు ఒక లారీ గ్రుద్దుకున్నాయి. లారీ యాక్సిలు విరిగి రెండు ముక్కలయింది లారీ తల్లక్రిందులై దూరంగావెళ్ళి పడింది. డ్రైవరుకు, క్లీనరుకు బలమైన దెబ్బలు తగిలినట్టు తెలియవచ్చింది.

నేటి మధ్యాహ్నం 2.40 గంటలకు గాంధి నగరంలో మరియొక ప్రమాదం జరిగింది.

సత్యనారాయణపురం నుంచి వస్తున్న సిటీ బస్సు, రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన నూజివీడు బస్సు గాంధినగరంలో యస్. కె. పి. వి. వి. హిందూ హైస్కూలు సమీపంలో గ్రుద్దుకొన్నాయి, రెండు మోటారు వాహనాల ఇంజన్లు పాడయినట్టు తెలియవచ్చింది.

పట్టణంలోని కొన్నిరూట్లకు చెందిన సిటీబస్సులు విర్నీతస్థలాలకు వెళ్ళకుండా మార్గమధ్యం నుంచి వెనుకకు త్రిప్పివేస్తున్నట్టు తెలియవచ్చింది.

ప్రయాణీకులను మధ్యస్థంగా వదలివేయడంవల్ల గమ్యస్థానానికి చేరలేక పోతున్నారు.

సిటీబస్ ప్రయాణీకులు ఈ విషయాన్ని విన్న పోలీసు అధికారులకు తెలియజేయగా పర్యవేక్షణ కొనసాగుతున్నట్టు తెలియ వచ్చింది.

సీతానగరంలో స్నానాలు

గుంటూరుజిల్లాకుచెందిన సీతానగరంలో విన్నటి రోజున 1.20000 నేడు 1,25000 మంది యాత్రికులు స్నానాలు చేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం డి.ఆర్.ఓ. శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ హనుమంతనాయుడు ప్రభృతులు అక్కడే వుండి యాత్రికులకు సౌకర్యాలు చేకూరుస్తున్నారు.

జాక్విలిన్ కెనెడీ పునర్వివాహం

న్యూయార్క్, అక్టోబర్ 18— జాక్విలిన్ కెనెడీ రానున్న కొలది వారాలలో బహుశా ఒక వారంలోపలనే మహాభాగ్యవంతుడైన గ్రీక్ నౌకా వాణిజ్యవేత్త అరిస్టాటిల్ సోక్రటీస్ ఒనాసిస్‌ను వివాహమాడబోతున్నట్టు నిన్న ఇక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

ఈ విషయాన్ని శ్రీమతి కెనెడీ తల్లి శ్రీమతి హెచ్. ఎం. అచిన్‌క్లాస్ మాజీ కార్యదర్శిని నాన్సీ టకర్మన్ ద్వారా వెల్లడించింది.

బహుశా ఒక వారం రోజులలోనే పెండ్లి జరగవచ్చునని, అయితే అది ఎక్కడ జరుగుతుందో తనకు తెలియదని మిస్ టకర్మన్ పేర్కొన్నది

ఈ ప్రకటన కెనెడీ కుటుంబం ఆప్త మిత్రులలో కొందరికి ఆశ్చర్యం కలిగించింది. ఒనాసిస్ పెక్కు సంవత్సరాలుగా కెనెడీ కుటుంబానికి స్నేహితుడుగా వుంటూ వచ్చారు. ఆయన మెడిటరేనియన్‌లో విలాస సౌభాగ్యవంతమైన నౌకలో శ్రీమతి కెనెడీకి ఆతిథ్యమిచ్చారు. ఇటీవల వరకు వారి మధ్య సంబంధం అముష్కికమైనదని అనుకొంటూ వుండేవారు.

శ్రీమతి జాక్విలిన్ కెనెడీ వితంతువు, ఆమె భర్త అమెరికా మాజీ ప్రెసిడెంట్ జాన్ కెనెడీ హత్య కావింపబడ్డాడు. ఆమె వయస్సు 39 సంవత్సరాలు.

ఒనాసిస్ ప్రపంచ మహా ధనవంతులలో ఒకరు. ఆయన వయస్సు 62 సంవత్సరాలు.

సోవియెట్-చెక్ సైనిక ఒప్పందం

రష్యా పార్లమెంట్‌చే త్వరలో ధ్రువీకరణ

మాస్కో, అక్టోబర్ 18—సోవియెట్ యూనియన్ పార్లమెంట్ ఈ నెల అఖరులోగా సమావేశమై సోవియెట్—చెకోస్లొవాక్ ఒప్పందాన్ని ధ్రువీకరించగలదని తెలుస్తున్నది.

ఈ ఒప్పందం ప్రకారం చెకోస్లొవాకియా సోవియెట్ సైనికదళాలను నియమించడానికి అవకాశం కల్గుతున్నది.

సోవియెట్ ప్రధాని అలెక్సా కోసిగిన్ ప్రాగ్‌లో 24 గంటలపాటు వున్న తర్వాత నిన్న తిరిగి మాస్కో వచ్చారు. ఆయన ప్రాగ్‌లో సోవియెట్—చెకోస్లొవాక్ ఒప్పందంపై సంతకం చేశారు.

కోటియా గ్రామాల ప్రజలపై ఒరిస్సా అధికారుల వత్తిడి

భూమి శిస్తును తమకు చెల్లించకపోతే తీవ్ర పరిణామాలుతప్పవని హెచ్చరిస్తున్నారట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 18—

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోని కోటియా గ్రూపు గ్రామాలలోని ప్రజలపై ఒరిస్సా ప్రభుత్వం అధికారులు వత్తిడిచేసే ధోరణులను, బెదరింపు వైఖరిని అనుసరిస్తున్నట్టు నేడిక్కడకు అధికారరీత్యా అందిన వార్తలు తెలుపుతున్నవి.

ఒరిస్సా విభజన జరిగినప్పటి నుంచి, అవిభక్త మద్రాసు రాష్ట్రంలో భాగంగా 21 కోటియా గ్రూపు గ్రామాలు వుంటున్నవని, ఆంధ్రప్రభుత్వం చెబుతుండగా, ఆ గ్రామాలు తమకు చెందినవేనని ఒరిస్సా వాదిస్తున్నది.

ఒరిస్సా రాష్ట్రంలోని పొట్టాంగికి చెందిన బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసర్ మొన్న మంగళవారంనాడు కోటియా గ్రూపుకు చెందిన కొన్ని గ్రామాలలోనికి పోలీసు దళంతో ప్రవేశించి, గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారని, భూమిశిస్తును ఒరిస్సా ప్రభుత్వానికే చెల్లించవలసిందిగా గ్రామస్థులను ఆయన కోరారని ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

భూమిశిస్తును ఒరిస్సా ప్రభుత్వానికి రెండు లేదా మూడు రోజులలో చెల్లించాలని, లేనిపక్షంలో "తీవ్ర పరిణామాలను" ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండాలని దూతభద్ర గ్రామ మనసభను బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్ బెదరించినట్టు తెలుస్తున్నది.

భూమిశిస్తు క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 25 రూపాయలను వసూలు

(మిగతా 4 వ పేజీలో)

కాకుమాను వసుంధర
జననం 18-5-57 మరణం 19-10-67

బంగారుతల్లీ! విచిత్రమైన ఆటబొమ్మలాగున మమ్మల్ని ఒక పదేళ్లు మురిపించి దాటిపోయావా ?

నిన్ను తలవనిక్షణము లేదు...

కన్నీటితో,
కాకుమాను వెంకటేశ్వరరావు,
కాకుమాను అన్నపూర్ణ,
"టోనీ"

ఆంధ్రజ్యోతి
దినపత్రిక

దీపావళి ప్రత్యేక సంచిక

దీపావళి పర్వదినం సందర్భంగా "ఆంధ్రజ్యోతి" దినపత్రిక ప్రత్యేకసంచిక వివిధ వ్యాసాలతో, సారస్వతానుబంధంతో పన్నెండు పేజీలు తక్కువ కాకుండా అక్టోబర్ 21 వ తేదీ సోమవారంనాడు ప్రచురితమౌతుంది.

అక్టోబర్ 20 వ తేదీ ఆదివారం సంచిక మాత్రం ఆరు పేజీలతో మామూలుగా వెలువడుతుందని ఏజెంట్లు, పాఠకులు గమనించవలెనని కోరుతున్నాము.

—మేనేజర్. "ఆంధ్రజ్యోతి"

1968 అక్టోబర్ 19 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ ద్వాదశి
ద్వాదశి : ఉ॥ 10 01 పుబ్బ ఉ॥ 10 26
వర్జ్యం : సా॥ 5 20 నుంచి 6 52 వరకు

• • •

1968 అక్టోబర్ 20 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ త్రయోదశి
త్రయోదశి: ఉ॥ 8 18 ఉత్తర: ఉ॥ 9 25
చతుర్దశి తె॥ 6.01 (నరకచతుర్దశి)
వర్జ్యం: సా॥ 5.15 నుంచి 6 45 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

గాంధీజీ సందేశం

"విప్లవాత్మకమైంది గాంధి చింతన మానవ స్వభావంలో గొప్ప మార్పును సాధించ డానికి ఆయన కృషి చేశారు" — ఇవి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వాక్యాలు గాంధీజీ శత జయంతి సందర్భంలో తాము సంకలనం చేసిన *సంపుటానికి* పీఠికలో ఆయన ఈ వాక్యాలను వ్రాశారు.

గాంధీజీని గురించి ఒక మహత్తర సత్యాన్ని ఈ వాక్యాల ద్వారా డాక్టర్ రాధా కృష్ణన్ విశదం చేశారు "భారతజాతి పిత"గా మనం గాంధీజీని ప్రస్తుతించడం కద్దు కాని, ఆయన లక్ష్యం మనకు, మన దేశానికి పరి మితమైంది మాత్రమే కాదు; ప్రపంచ పురో గతినే, మానవాళి వికాసాన్నే ఆయన లక్షిం చారు. అయినా, భారతదేశాన్ని ఆయన తన ప్రధాన కార్యక్షేత్రంగా చేసుకొనడం తనలక్ష్యాలు విశిష్టమైనవని, తన విధానాలు శక్తిమంతమైన వని ఇక్కడ తాను నిరూపించకపోతే తక్కిన దేశాలలో వాటిపట్ల విశ్వాసం కుదురుకొనదన్న భావంతోనే.

ఈ సంకలనంలోనే హోమర్ ఎ జాక్ వ్రాసిన వ్యాసాన్ని చూస్తే, 1936లో అమెరికా నుంచి వచ్చిన నీగ్రో దంపతులు ఒకసారి తమ దేశానికి రావలసిందని, తమ సమస్యలను పరిశీ లించి, వాటి పరిష్కారానికి తగు సూచనలు చే యవలసిందని గాంధీజీని కోరగా, "నా విధానాలు శుష్కమైనవి కావని నేను ఈ దేశంలో స్పష్టంగా నిరూపించలేక పోయి నప్పుడు నేను మీకు అందించగల సందేశం ఏమి వుంటుంది?" అనే ధోరణిలో ఆయన జవాబు చెప్పినట్టు తెలుస్తుంది భారతదేశ స్వాతంత్ర్య సాధనకై గాంధీజీ చేసిన కృషి ఒక బృహత్తర కార్యక్రమంలో - మానవాళి సముద్ధరణ కార్యక్రమంలో - కేవల మొక భాగమని ఈ పలుకుల ద్వారా తెలియడంలేదా?

గాంధీజీ తన లక్ష్యాలన్నింటిని ఇక్కడ సాధించలేకపోయినా, కనీసం భారతసాతంత్ర్య సాధనలో విజయం పొందినందువల్లనే ఈనాడు అమెరికాలో నీగ్రోలైనా. చెకొస్లోవాకియాలో దాని పేరులైనా ఆయన సత్యాగ్రహ పద్ధతు లను భక్తి విశ్వాసాలతో అనుసరిస్తున్నారని చెప్పడం అత్యుక్తి కాగలదా? 1930 లోనే గాంధీజీ "నీగ్రోలే స్వచ్ఛమైన అహింసా సందేశాన్ని ప్రపంచానికి అందించవచ్చు" అని పేర్కొన్నారు. మార్టిన్ లూథర్ కింగ్ తన ఆత్మ బలిదానం ద్వారా ఈ పలుకులను నిజం చేయలేదా?

గాంధీజీ ఆర్థిక, పారిశ్రామిక విధానాలతో ఏకీభవించడం అందరికీ సాధ్యం కాకపోవచ్చు. ఆయన బోధనలు మరి కొన్నింటి విషయమై కూడా ధర్మ సందేహాలు వుండవచ్చు. కాని, ఆయన చెప్పినట్టు, మానవ ప్రవృత్తిలో మార్పు రానిదే మానవజాతికి పురోగతి లేదు, లేదు, ముమ్మాటికీ లేదు

ఈ సంకలనంలోని అన్ని వ్యాసాలు ఒకే స్థాయిలో లేవు ఒక విధంగా ఈ సంకలనం కంటె గాంధీజీ 70వ జన్మదినోత్సవ సంద ర్భంలో డాక్టర్ రాధాకృష్ణన్ ప్రచురించిన సంక లనం మొత్తంపై ఉత్తమంగా వున్నట్టు తోస్తు న్నది ఏమైనా, ఇది బహుళ ప్రచారాన్ని పొందవలసిన ప్రచురణ గాంధీజీ సందేశంలో ఇదివరలో కంటె ఈ నాడు ప్రపంచానికి ఎక్కువ ఆవశ్యకత వున్నది. అందరికంటె మిన్నగా ఈ విషయాన్ని డాక్టర్ రాధాకృష్ణన్ తమ పీఠికలో తమ సహజ ప్రజ్ఞాప్రాభవాలతో నిరూపిస్తున్నారు

* Mahatma Gandhi : 100 Years. Ed. by Dr. S. Radhakrishnan. Rs. 17-50. Copies can be had from M/s. Orient Longmans, Mount Road, MADRAS-2.

కాశ్మీర్ "ప్రజా సదస్సు" సాధించిందేమిటి?

సిద్ధాంతాల నుంచి ఆదరణ, ఆదరణ నుంచి సిద్ధాంతం ఉత్పన్నమవుతాయని, ఈ రెంటికీ అవినాభావ సంబంధం వున్నదని అంటుంటారు. కాని అప్పుడప్పుడు ఇలా జరగకపోవడం మన దైనందిన జీవిత లో చూస్తూనే ఉంటాము. అనేక విషయాలు మన కళ్ళ ముందు జరుగుతున్నా, వాటిని గమనించే శక్తి మనకు లేకుండాపోతూ వుంటుంది.

ఇతరులకు నీతులు చెప్పడం ఎంత తేలికో వాటిని స్వయంగా ఆచరించడం అంత కష్టం. అవినీతి పనికిరాదని, మానవుడు ఉత్తమ నైతిక విలువలను పెంపొందించాలని ఉన్యాసాలివ్వడం అతిసులభం రాజకీయనాయకులకు ఉపన్యాసాలివ్వడ మంటే మంచినీళ్ళప్రాయం. కాని, ఉపన్యాసా లిచ్చేవారు ఇతరులకు మార్గమే బోధిస్తారు కాని, తాము అవలంబించాలనేది లేదు. అందులోను అధి కారంలో వున్న అదృష్టవంతులను అడగగలతాహతు ఎవరికి వుంటుంది?

కాశ్మీర్ సమస్య పరిష్కారమైపోయిందని, ఇక ఆ ప్రస్తావనే లేదని మన నాయకులు అంటున్నారు. ఈ సమస్య పరిష్కారం కాలేదంటున్నారు షేక్ అబ్దుల్లా, ఆయన అనుయాయులు, రెండు దశాబ్దాల క్రితమే ఈ సమస్య పరిష్కారమైపోయింది. ఆ తరువాత నాలుగు జనరల్ ఎన్నికలు జరిగాయని మన నాయకుల వాదం. అయితే. ఈ ఎన్నికలు జమ్మూ-కాశ్మీర్ శాసనసభకు, లోకసభకు జరిగాయి కాని, కాశ్మీరు విలీనంపై ప్రజాభిప్రాయ సేకరణ జరగలేదని కొందరి వాదం. కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో విలీనం కావడాన్ని అంగీకరించే కదా, కాశ్మీర్ ప్రజలు ఈ జనరల్ ఎన్నికలలో పాల్గొన్నారు? అయినప్పుడు కాశ్మీర్ విలీనాన్ని గురించిన ప్రస్తావేమున్నది? ఈ సమస్యను ఇప్పుడు తిరగతోడవలసిన అవసరం విజంగా లేదు.

కాశ్మీర్ పాకిస్తాన్‌లో చేరాలని పాక్ నాయకుల వాదం, కాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి వుండాలని మరికొందరి వాదం, కాశ్మీర్ ఇప్పుడు రెండు భాగా లుగా వున్నది కొంతభాగం పాకిస్తాన్ ఆక్రమణలో వున్నది. ఇదికూడా భారత్‌కే చెందిందని భారతీయ నాయకుల వాదం అయితే, చైనా ఆక్రమించిన భారత ప్రాంతాలకు తిరిగికాలిచ్చినట్టే పాక్ ఆక్ర మిత కాశ్మీర్ ప్రాంతాలకు కూడా తిరిగికాలిచ్చాము. వాటిని స్వాధీనం చేసుకోవాలంటే యుద్ధం తప్ప మరొక మార్గం లేదు. యుద్ధానికి భారతదేశం సిద్ధంగా లేదు.

కాశ్మీర్ అసలు సమస్య ఏమిటో, షేక్ అబ్దుల్లా విజంగా ఏమి వాంఛిస్తున్నాడో అర్థం చేసుకోవడం కష్టం, ఇండియన్ యూనియన్‌లో భాగంగా వుంటూనే, యూనియన్ రాజ్యాంగ పరిధికి లోబడి కాశ్మీర్ సమస్యను పరిష్కరించాలని జయప్రకాశ్ అంటున్నమాటలను అర్థం చేసికోవడంకూడాకష్టమే. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కావాలని షేక్ అబ్దుల్లా భావిస్తుండవచ్చు, ప్రత్యేక ప్రతిపత్తి అంటే ఏమిటో? అదేది నిర్ణయించడం కష్టం. కాశ్మీర్‌ను ప్రత్యేక రాష్ట్రంగా గుర్తించడమా లేక ప్రత్యేక దేశంగా గుర్తించడమా? లోకసభకు జరిగిన ఎన్నికలలో రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో కాశ్మీర్ ప్రజలు పాల్గొన్నారు, కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగ మనడానికిది విజంగా చాలు. కాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తియిస్తే, దాని రక్షణ బాధ్యత ఎవరు వహిస్తారు? కాశ్మీర్ కీలక స్థానంలోవున్నది. చైనా భారత్‌ను చిక్కుల్లో పెట్టడానికి కాశ్మీర్ మంచి సాధనంగా ఉపయోగపడుతుంది. కాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించడం మార్క్సిస్టులకు చాలా ఉపయోగంగావుంటుంది. చైనా సహా యంతో కాశ్మీర్ ద్వారా భారతదేశంలో తమ పోరా టం సాగించడానికి మంచి అవకాశం ఏర్పడుతుంది.

వేర్పాటు ధోరణులు

అయితే ఇక్కడ ఒక విషయం గమనించాలి. వేర్పాటు ధోరణులు అన్ని రాష్ట్రాలలోను పెరుగు తున్నాయి. జాతీయ సమైక్యం కావాలని మన నాయ కులుఎంతగా వినాదాలిస్తున్నారో, జాతీయ విచ్ఛిత్తి

"సాగర్"

అంత బాగా జరుగుతున్నది. రాష్ట్రాలమధ్య వివా దాలు పెరిగిపోతున్నాయి. ఏ రాష్ట్రానికారాష్ట్రం తనఅధికారాలు పెరగాలంటున్నది. కేంద్ర రాష్ట్రా లకు ఇంకా ఎక్కువ అధికారాలివ్వాలని మన ముఖ్య మంత్రి బ్రహ్మానందరెడ్డి కూడా అనేకసార్లు ఉద్ఘా టించారు. కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూదిపాద్ కేంద్రం అధికారాలనే ధిక్కరించాడు. తెలంగాణా ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటుచేయా లని అంటున్నారు తెలంగాణావారు వాగ జాతులకు ప్రత్యేక రాష్ట్రం వున్నది కొన్నాళ్ళు గడిస్తే, రాయలసీమ వారు తమకు ప్రత్యేక రాష్ట్రం కావా లని అన్నా. ఆశ్చర్యపడవలసింది లేదు పదవుల సంఖ్యకన్నా రాష్ట్రాల సంఖ్య ఎంత పెరిగితే అంత మంచిదికదా!

రాష్ట్రాలకు అధికారాలు పెరగాలనడంలో కాంగ్రెసు, కాంగ్రెసేతర రాష్ట్రాలమధ్య అంతగా విభేదాలు లేవు. కాంగ్రెస్ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాష్ట్రాలకుఅధికారాలు ఎక్కువ కావా లంటున్నారు. కాంగ్రెసేతరరాష్ట్రాలయిన మద్రాసు, కేరళ ముఖ్యమంత్రులు అదే చెబుతున్నారు. అయి నప్పుడు కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి వుండాలని షేక్ అబ్దుల్లా కోరడంలో వింత ఏమి వున్నది? అయితే, మిగిలినరాష్ట్రాలవారెవరు స్వతంత్ర ప్రతి పత్తి వికోరడం లేదు, వీరంతా యూనియన్‌లో అంతర్భాగాలుగానే వుండాలంటున్నారు.

షేక్ అబ్దుల్లా కూడా యూనియన్ రాజ్యాంగ పరిధికి లోబడే కాశ్మీర్ సమస్య పరిష్కారం కావా లని అంగీకరించే ధోరణికి వచ్చారు.

కాశ్మీర్‌లో ఎన్నికలు స్వేచ్ఛగాను, న్యాయసమ్మ తంగాను జరగలేదని జాతీయ మహాసభ నాయకుడు బక్షీగులామ్ మహ్మద్ వాదిస్తున్నాడు. అధికార ఒత్తిడి, డబ్బుపెట్టి ఓట్లు కొనడం, ఇతర అవినీతి మార్గాలు ప్రతిరాష్ట్రంలోవున్నాయి, అయితే,రాష్ట్రాల మధ్య ఈ విషయంలో కొంత వ్యత్యాసం వుండ వచ్చు. కాశ్మీర్‌లో ఎన్నికలు జరిగిన సమయంలో షేక్ అబ్దుల్లా, ఆయన అనుయాయులు జైళ్ళలో వున్నారు, అందువల్ల ప్లెబిసైట్ ఫ్రంట్ నాయ కులు ఆ ఎన్నికలలో తగినంతగా పాల్గొనలేక పోయారు. కాశ్మీర్ లోయలో అబ్దుల్లాకు ఎదురుబడి వున్నది. ఇప్పటికీ ఆయనకు కాశ్మీర్ రాష్ట్రంలో ఎదురుబడి తిగ్గ లేదు. ఉప ఎన్నికలలో అబ్దుల్లా పోటీ చేసి గెలవచ్చు కదా అని అనవచ్చు, కాని ఉప ఎన్నికలో తానొకడు గెలిచి ప్రయోజనం లేదు జనరల్ ఎన్నికలలో అయితే తన ప్లెబిసైట్ ఫ్రంట్ నంతటినీ రంగంలో పూర్తిగా దింపవచ్చు.

ఇదిలా వుండగా, పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను భద్రతా సంఘంలో తిరగతోడాలని ప్రయత్నిస్తు న్నది. భద్రతా సంఘంలో భారత శాశ్వత సభ్యత్వం దిసెంబరులో పూర్తి అవుతుంది. అటు పిమ్మట ఈ సమస్యను లేవనెత్తితే పాకిస్తాన్ అనుకూల ఎరి స్థితిలో వుంటుంది. ఈ సారి రష్యా వైఖరి ఎలా వుందదోయేదీ చెప్పడం కష్టం. కాశ్మీర్ విషయంలో రష్యా వైఖరిలో మార్పు వస్తున్నది. పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయడానికి రష్యా నిర్ణయిం చడంవల్ల కాశ్మీరుపై కూడా రష్యా వైఖరి మార వచ్చు భద్రతాసంఘంలో కాశ్మీర్ సమస్య ఈసారి చర్చకు వస్తే, రష్యాతో సహా అగ్రరాజ్యాలన్నీ తటస్థంగా వుంటే ఆశ్చర్యపడవలసింది ఏమీలేదు. కాశ్మీర్ సమస్య పరిష్కారం కావడం అగ్రరాజ్యా లకు అంతగా ఆమోదయోగ్యం కాకపోవచ్చు. సమ స్యలు లేకపోతే అగ్రరాజ్యాలకు నిద్రపట్టదు. వారి అధికార రాజకీయాలకు సమస్యలు వుండడం అవ సరం.

కాశ్మీర్ సమస్య పరిష్కారమైపోయిందని మనం ఎంత వాదించినా అది సమస్యగానే వున్నది భద్రతా సంఘంలో ఈసారి ఈ సమస్య చర్చకు వస్తే, భారత్ పరిస్థితి ఇరకాటంలో పడవచ్చు. ఇండియన్ యూనియన్‌లో వుండడమే శ్రేయస్కరమని కాశ్మీర్ ప్రజల అనుభవంవల్ల గుర్తించారు. ఇండియన్ యూనియన్‌లో భాగంగా వుంటూనే ఈ సమస్యను పరిష్కరించాలని షేక్ అబ్దుల్లా ఖచ్చితంగా అంగీకరించేటట్టయితే, ఆ రాష్ట్రంలో తిరిగి స్వేచ్ఛా యుతంగాను, న్యాయసమ్మతంగాను ఎన్నికలు జర పడం ఉత్తమ పద్ధతేమోననిపిస్తుంది అబ్దుల్లాను భారత్ ఆకర్షించడం మంచిది. పాకిస్తాన్, చైనాల కౌగిలిలోకి షేక్ అబ్దుల్లా పోకుండా భారత్‌లో చేర్చు కోవడం అన్నివిధాలా భారత్‌కు శ్రేయస్కరం. అందువల్ల షేక్ అబ్దుల్లాను, ఆయన అనుయాయు లకు ఎన్నికలలో పాల్గొనడానికి అవకాశ మిచ్చేం దుకై ఆ రాష్ట్రంలో తిరిగి జనరల్ ఎన్నికలు జర పడం ఉచితంగా కనిపిస్తుంది,

ఈ రోజులలో ఏ సమస్యకు శాశ్వత పరిష్కార మంటూ లేదు. ఒక సమస్యపోతే మరొక సమస్య తయారవుతుంది. అందువల్ల కాశ్మీరుసమస్యకుకూడా శాశ్వత పరిష్కారమంటూలేదు. శాశ్వత పరిష్కార మల్లా యూనియన్‌లో కాశ్మీరు అంతర్భాగమని అంగీకరించడమే.

భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల త్యాగనిరతి

[నేడు విప్లవ వీరుడు సర్దార్ భగత్‌సింగ్ సంస్మరణ దినం సందర్భంగా ఆయన జీవిత విశేషాలను వివరించే ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము. —ఎడిటర్.]

భారత స్వాతంత్ర్యోద్యమంలో తమ జీవి తాలను తృణప్రాయంగా అత్యార్పణ చేసిన స్వాతంత్ర్యయోధుల దివ్య చరిత్రలు స్ఫురణకు వచ్చినప్పుడు మేను పులకరిం చని భారతీయుడు వుండడు. బాలిసత్వంలో ప్రజ్వరిల్లుతున్న భారతజాతి దాస్యవిమోచనకు మహా వీరులైన సర్దార్ భగత్‌సింగ్, రాజ గురు, సుఖదేవ్, చంద్రశేఖర ఆజాద్ మొదలగువారు నడిపించిన విప్లవోద్యమాల ఫలితంగాను, జాతీయోద్యమం ఉధృతంగా సాగించినఫలితంగాను మనకుస్వాతంత్ర్యం లభించింది. ఆ మహావీరుల వీరోచితమైన పోరాటాలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతాయి.

1929-30లో జరిగిన లాహోర్ కుట్ర కేసు చరిత్ర ప్రసిద్ధికెక్కింది. కేంద్ర అసెం బ్లీలో బాంబు ప్రేలినప్పటినుంచి, సర్దార్ భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లను ఉరి శిక్షకు బలిచేసే వరకు భారతజాతి దృష్టి అంతా ఈ కేసు మీదనే కేంద్రీకరిం బడింది. చివరకు ఈ కేసు ఏ విధంగా ముగుస్తుంది? దాని ఎర్రవసానం ఎలా వుంటుంది? ఈ స్వాతంత్ర్య వీరుల పుట్టు పూర్వోత్తరాలేమిటి? వీరి అమూల్యమైన సిద్ధాంతాలేమిటి? ఏ మహత్తర ఆశయం కోసం తమ అమూల్యమైన జీవితాలను తృణప్రాయంగా అత్మార్పణ చేస్తు న్నారు? మొదలైన విషయాలను తెలుసు కోవడానికి భారతప్రజానీకం తహతహలాడి పోయింది.

యువకులలో రాజకీయ చైతన్యం తీసుకు రావడానికిగాను సర్దార్ భగత్‌సింగ్ "నా జవాన్ భారత్ సభ"ను ఏర్పాటుచేసి యువ జనులలో సామ్యవాద భావాలను ప్రవేశ పెడుతూ. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించడానికి సాయుధ పోరాటం ఎంతైనా అవసరమని యువకు లలో ప్రచారం చేసేవారు.

ఈ "నౌజవాన్ భారత్ సభ" ఆ రోజు లలో విప్లవ యోధులకు ఒక రిక్రూటింగ్ కేంద్రంగా ఉపయోగపడుతుండేది. అప్పట్లో పంజాబ్ రాజకీయాలలో ప్రముఖ పాత్రను నిర్వహిస్తుండేది. యువకులలో నవ చైత న్యాన్ని రగిలింపజేసింది. అనేక మందిని రాజకీయ నాయకులుగా తయారు చేసింది ఈ నౌజవాన్ భారత్‌సభ'

దేశ రాజకీయ పరిస్థితులను ఎప్పటి కప్పుడు ప్రజలకు తెలియజేయడానికి సర్దార్ భగత్‌సింగ్ "కీర్తి"అనే సోషలిస్టు పత్రికను నడిపించసాగారు.

1928లో సైమన్ కమిషన్‌కు వ్యతిరే కంగా దేశమంతటా ప్రజ్వరిల్లిన ప్రద ర్శనలు జరిగాయి, లాలాలజపత్‌రాయ్ అధి పత్యాన లాహోర్‌లో జరిగిన ప్రదర్శనాన్ని పోలీసులు లాఠీప్రయోగంతో చెదరగొట్టారు. అనేక మందికి బలమైన గాయాలు తగి లాయి. ఈ ప్రదర్శనానికి నాయకత్వం వహించిన లజపతిరాయ్ కూడా దెబ్బలకు గురి అయ్యారు. చివరకు "పంజాబ్ కేసరి" లాలా లజపతిరాయ్ మృత్యువాత పడ్డారు.

పంజాబ్ కేసరి మరణవార్త విప్లవ కారుల హృదయాలను కలచివేసింది. దేశ ప్రజలందరు కన్నీరు మున్నీరుగా విలపిం చారు. దేశంకోసం తన ప్రాణాన్ని బలి పెట్టిన త్యాగమూర్తి లజపత్‌రాయ్‌ని సంస్మ రిస్తూ, బ్రిటిష్ ప్రభుత్వంపై దెబ్బకు దెబ్బ తీయాలని విప్లవకారులందరు నిర్ణయించారు. ఈ హింసాకాండకు కారణభూతుడైన సాండర్స్‌ను కాల్చివేశారు. అతని చావుకు దేశ ప్రజలందరు ఆనంద భరితులయ్యారు.

1919 లో కేంద్ర అసెంబ్లీలో కార్మికో ద్యమాన్ని అణచడానికి తయారుచేసిన కార్మిక వివాదాల బిల్లు ప్రాణంపోయింది, వెంటనే అధికారవర్గం కూర్చుండే బెంచీల సమీపంలో బాంబులు ప్రేలాయి. అసెంబ్లీ హాలు దద్దరిల్లిపోయింది. సర్దార్ భగత్‌సింగ్, దత్తులను అరెస్టు చేశారు. భగత్‌సింగ్ తను ఇచ్చిన వాఙ్మూలంలో "నా దేశ ప్రజలందరకు సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చేవరకు మేము విశ్రమించేది లేదు." అంటూ గర్జిం చాడు.

బ్రిటిష్ ప్రభుత్వం విప్లవకారులపై దారుణ విరుద్ధ విధానాన్ని అమలు జరిపింది అనేక మందికి ద్వీపాంతరవాస శిక్షలు విధించింది. అనేక మందిని చిత్రహింసలకు గురిచేసింది. వీటినన్నిటిని లెక్కచేయక స్వాతంత్ర్యం సంపాదినే తమ ధ్యేయంగా భావించి అనేక మంది వీరులు అమరులయ్యారు.

1931 లో విప్లవమూర్తులైన సర్దార్ భగవత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లను బ్రిటిష్ ప్రభుత్వం అమానుషంగా ఉరి తీసింది. ఆ వీరుల మరణానికి దేశం యావత్తు కన్నీరు కార్చింది. రాజకీయాకా శంలో కొద్దికాలంపాటు ఉజ్వలంగా ప్రకా శించిన విప్లవజ్యోతి ఆరిపోయింది.

సర్దార్ భగత్‌సింగ్, తదితర అమర వీరులకు ఆంధ్ర యువలోకం శ్రద్ధాంజలి సమర్పించుకుంటున్నది.

— కొట్టాపు లక్ష్మణస్వామి

తంతి, తపాలా శాఖ ఉద్యోగుల ఆందోళన

బుధవారంనాడు కేరళలో దౌర్జన్య సంఘటనలు

న్యూఢిలీ. అక్టోబర్ 18— తంతి, తపాలాశాఖోద్యోగులు మొన్న ఆందోళన జరిపిన సందర్భంగా ఎర్నాకుళం, తెలి చారి, త్రివేంద్రంనగరాలలో కొన్ని దౌర్జన్య సంఘర్షణలు జరిగినట్టు వార్తలు అందినవి, ఎర్నాకుళంలో అసిస్టెంట్ ఇంజనీర్ రోడ్డుమీద అపస్మారక స్థితిలో వుండగా కనుగొన్నారు. ఆయన ఆఫీసునుంచి ఇంటికి వెడుతుండగా ఆయనను ఎవరో కొట్టారు.

చెరివెరిలో ఒక ఉద్యోగిని కొంతమంది అవరేటర్లు కొట్టారు.

త్రివేంద్రంలో ఒక మహిళా ఉద్యోగి ఇంటికి తిరిగి వస్తుండగా ఎవరో రాయి విసరడంతో స్వల్పంగా గాయాలు తగిలినవి.

ఢిల్లీలో తంతి, తపాలా శాఖ కృషి పరి తంగా రిజిస్టర్ లెటర్స్, పార్సెల్స్, మని ఆర్డర్స్ బట్వాడా పరిస్థితి మెరుగుపడింది.

అదేవిధంగా ట్రంక్ కాల్స్ పరిస్థితికూడా మెరుగుపడింది.

కాలికట్ పట్టణంలో పోస్టల్ ఉద్యోగులచే హారార్తుగా సమ్మె

కాలికట్, అక్టోబర్ 18— ఇక్కడి కేంద్ర తపాలాకార్యాలయోద్యోగులు సెప్టెం బర్ 19 వ తేదీ సమ్మెలో పాల్గొన్నందుకు ప్రతీకార చర్యగా తమ వాయిదాని బదిలీ చేశారని ఆరోపిస్తూ ప్రభుత్వ చర్యకు నిర సన సూచకంగా మొన్న ఒక గంటపాటు సమ్మె జరిపారు.

తెలంగాణా హక్కుల పరిరక్షణ

ఎన్. జి. ఓ. ల సంఘం ఆధ్వర్యాన జరిగిన సభలో విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 18—"తెలం గాణా ప్రాంత ప్రభుత్వోద్యోగులకు జరి గిన అన్యాయాలపై విచారణ జరపడానికి ఒక కమిటీని నియమించాలి"ని ఇక్కడ ఒక బహిరంగసభలో కోరారు.

"తెలంగాణా హక్కుల పరిరక్షణదినం" సందర్భంగా తెలంగాణా ఎన్. జి ఓ సంఘం ఈ సభను ఏర్పాటు చేసింది.

సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఆర్. అమోస్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం ఉద్యమం నడుపుడానికి ఎన్. జి. ఓ. ల సంఘం ఉద్దేశించినట్టు చెప్పారు. తెలంగాణా హక్కులను ఉల్లంఘించిన సందర్భాలు కొన్ని వేలున్నాయని ఆయన చెప్పారు.

మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఇ. వి. సద్య నాథన్ మాట్లాడుతూ తెలంగాణాకు సంబం ధించిన కేబినెట్ మంత్రులు న్యాయాన్ని సమ ర్థించాలని ముఖ్యమంత్రిని సంతోషపెట్టే ధోరణిని విడనాడాలని చెప్పారు.

తెలంగాణా ప్రత్యేక హక్కులను మరొక అయిదు ఏళ్ళపాటు పొడిగించాలని సభలో కోరారు.

వార్తా పత్రికలకు ప్రభుత్వం ప్రకటనలు

నవంబర్‌నుంచి కొత్త విధానం అమలు

("ఆంధ్రజ్యోతి" పత్రికరి)

హైదరాబాద్, అక్టోబర్ 18—నవంబర్ ఒకటవ తేదీనుంచి అన్ని పత్రికాదినాల సంద ర్భంలో వార్తా పత్రికలకు ప్రభుత్వం అడ్వర్టైజ్‌మెంట్లను ఇచ్చే పద్ధతిని సవ రించినట్టు సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడు ప్రకటించారు.

ప్రభుత్వం నుంచి అడ్వర్టైజ్‌మెంట్లు పొందే పత్రికల విషయంలో ఇక డిపార్ట్ మెంట్ ఒకే ఒక జాబితాను నిర్వహిస్తుం దని ఆయన విలేకరులకు చెప్పారు.

కొన్ని మాసాల క్రితం శాసన సభలో ప్రకటించిన జాబితాను డైరెక్టర్ ప్రతి మూడు మాసాల కొకసారి పునఃపరిశీలిం చగలరని కూడా ఆయన అన్నారు.

నిన్న సమాచార శాఖ డైరెక్టర్ పదవిని స్వీకరిం చిన శ్రీ భమిడిపాటి కుక్కుటేశ్వర రావును విలేకరులకు మంత్రి పరిచయం చేశారు.

ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి కృషిని వివరించగల ఒక ప్రభుత్వ సమా చార కేంద్రాన్ని నవంబర్ ఒకటవ తేదీన ఢిల్లీలో ప్రారంభించనున్నట్టు మంత్రి తెలియజేశారు.

దాదాపు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఢిల్లీలో తమ ప్రత్యేక సమాచార కేంద్రా లను ఏర్పాటుచేశాయి.

కడప సమీపంలో బస్సు ప్రమాదం

ముగ్గురి మృతి : ఇరవై మందికి గాయాలు

కడప, అక్టోబర్ 18— నిన్న సాయం త్రం గువ్వల చెరువువద్ద ఒక ప్రయాణీకుల బస్సుకు సంభవించిన ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు.

డ్రైవర్‌తో సహా ప్రయాణీకులందరు గాయపడ్డారు. గాయపడిన వారిలో 20 మందిని ఇక్కడి ప్రభుత్వాస్పత్రిలో చేర్చారు.

గాయపడినవారిలో ఒక మహిళ ఆస్ప త్రిలో చేర్చినవెంటనే మరణించాడు. తక్కిన ఇద్దరు ప్రమాదం జరిగిన స్థలం లోనే మరణించారు.

ఇక్కడికి 15 మైళ్ళ దూరంలో బస్సు ఘాట్‌రోడ్డుమీదకు వచ్చిన తరువాత ఈ ప్రమాదం జరిగింది.

డ్రైవర్ ఘాట్‌రోడ్డుమీద మలుపు త్రిప్పుతుండగా బస్సు ప్రక్కగోడకి కొట్టు కుని గోతిలో పడింది.

గుడివాడ మున్సిపాలిటీ

కార్యవర్గ ఎన్నికలు నిలుపుచేస్తూ ఇంజంక్షన్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, అక్టోబరు 18—గుడివాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అక్టోబర్ 19వ తేదీ జరపకుండా చెయిర్మన్, సెక్ర టరీలకు ఇంజంక్షన్ ఇవ్వాలని కోరుతూ మూడవ వార్డు కౌన్సిలర్ శ్రీ అబ్దుల్ వరీఫ్ చేసిన దావాను ఆమోదిస్తూ జిల్లా మున్సిఫ్ శ్రీ కె. తారానాథ్ తాత్కాలిక ఇంజంక్షన్‌ను మంజూరుచేశారు. 19వ తేదీన జరిగే సమావేశంలో కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనవలసి వున్నది. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టం రూలు వెంబరు మూడు (2)ను అతిక్రమిస్తున్నదని వరీఫ్ వాదన.

వాది తరఫున శ్రీయుతులు పి. వెంకట రావు, వేమూరి రామకృష్ణయ్య వాదించారు.

జైపూర్, అక్టోబర్ 18— రాజస్థాన్ ప్రభుత్వం రాష్ట్రంలో రెండు వందలకు పైగా పశుగ్రాసం కేంద్రాలను నెల కొల్పింది.

ప్రధానితో కేరళ కాంగ్రెసు నాయకుల సమావేశం

రాష్ట్ర ప్రభుత్వ విపరీత ధోరణిపై ఫిర్యాదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18— కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. ఎ. బవా, రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లే టర్ పార్టీ నాయకుడు శ్రీ కె కరుణాకరన్ నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని, తమ రాష్ట్రంలో ఇటీవల సంభవించిన రాజకీయ పరిణామాలను వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సమ్మె సందర్భంలో జారీ అయిన కేంద్రం ఆదేశాలను అతిక్రమి చినకారణ కేంద్ర మంత్రివర్గంపట్ల విద్వేషాన్ని రెచ్చగొడుతున్నదని కూడా కేరళ కాంగ్రెసు నాయకులు తెలియజేసినట్టు భావిస్తు న్నారు. రాజ్యాంగానుసారంగా రాష్ట్ర పరిపాలన కొనసాగే టట్టు చూడడానికి తగిన చర్యలను తీసికోవాలని వారు కేంద్రాన్ని కోరారు.

ప్రధానితో సమావేశం తర్వాత శ్రీ బవా యు. ఎన్. ఐ. విలేకరితో మాట్లాడుతూ, ఇక కేంద్రమే అవసరమైన చర్యను గైకొనవలసి వున్నదని చెప్పారు. కేరళలో ప్రెసిడెంట్ పరిపాలనను విధించాలని రాష్ట్ర కాంగ్రెసు నాయకులు అభ్యర్థించారన్న విషయాన్ని ఆయన ఖండించారు.

గంగా - కోబడాక్ ప్రాజెక్టు సమస్య

భారత ప్రభుత్వ సూచనకు పాక్ సమాధానం పంపని స్థితి

న్యూఢిల్లీ, అక్టోబరు 18— తూర్పు పాకిస్తాన్‌లోని గంగా-కోబడాక్ ప్రాజెక్టును అక్టోబరునెల చివరలో పంద ర్శించడానికి భారతీయ ఇంజనీర్లకు అనుమతి ఇవ్వాలని భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి పాకిస్తాన్ ప్రభుత్వం ఇంతవరకు సమాధానం పంపలేదు

ఈ విషయాన్

1250 మంది మిజో దుండగుల లొంగుబాటు

కలకత్తా, అక్టోబర్ 17 — గత సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి 1250 మందికి పైగా మిజో దుండగులు ఆయుధాలతో భద్రతా దళాలకు లొంగిపోయినట్టు రక్షణ శాఖ నిన్నొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

గ్రామస్థులు తమకు ఎట్టి సహాయం అందజేయకపోవడంవల్ల మిజో దుండగులు విరాళ చందాలు తీసుకున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మిజో కొండలలో ఆగ్నేయప్రాంతంలో చేరిన భద్రతా దళాలవారు పెద్ద ఎత్తున ప్రేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



విజయవాడలో పుష్కరంఘాట్ వద్ద ఏడవ రోజున లక్షలాది యాత్రికులు స్నానాలు చేస్తున్న దృశ్యం

ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధనకు కృషి

కేంద్రమంత్రి శ్రీ కె. సి. పంత్ వివరణ

హాంకాంగ్, అక్టోబరు 18— వచ్చే మూడేళ్ళలో ఆహారరంగంలో స్వయం సమృద్ధి సాధించాలని ఇండియా ప్రయత్నిస్తున్నట్టు కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె.సి.పంత్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఆహార ధాన్యాల దిగుమతులను తగ్గించుకొనడం గురించి ప్రస్తుతం ఇండియా యత్నకాలను రూపొందించినట్టుకూడా ఆయన తెలిపారు.

వియోల్‌లో జరగనున్న కొలంబోపథకం సమావేశానికి వెడుతూ శ్రీ పంత్ ఇక్కడకు వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భూముల బిల్లు

రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ అక్టోబర్ 18— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భూముల (అక్రమణల తొలగింపు) బిల్లు, 1968 రాష్ట్రపతి ఆమోదించారు.

ప్రభుత్వ భూముల నుంచి అనధికారికంగా ఆక్రమించుకొన్న వారిని తొలగించడానికి ఈ బిల్లు ద్వారా ప్రభుత్వానికి అధికారం లభిస్తుంది

ఆంధ్రప్రదేశ్ నూలు మిల్లులలో తూర్పు పాక్ శరణార్థులకు శిక్షణ

— పథకానికి కేంద్రం మంజూరు

న్యూఢిల్లీ అక్టోబర్ 18— తూర్పు పాకిస్తాన్ నుంచి కొత్తగా వచ్చిన 425 మంది శరణార్థులకు ఆంధ్రప్రదేశ్‌లోని సహకార నూలుమిల్లులలో శిక్షణ ఇచ్చే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసింది.

శిక్షణ అనంతరం వీరికి నెల్లూరు, రాజమండ్రిలోని సహకార నూలుమిల్లులలో ఉద్యోగాలు కల్పిస్తారు.

స్పిన్నింగ్ అరు మాసాలు ఇతర విభాగాలలో మూడు నెలలపాటు శిక్షణ జరుగుతుంది.

స్పిన్నింగ్‌లో శిక్షణలో మొదటి మూడు నెలలకు అయే ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. తక్కిన మూడు నెలల ఖర్చును ఆ నూలుమిల్లులు భరిస్తాయి.

శిక్షణ అనంతరం 225 మందికి రాజమండ్రి సహకార నూలుమిల్లులోను, రెండు వందలమందికి నెల్లూరు సహకార నూలుమిల్లులోను ఉద్యోగాలు ఇస్తారు.

వీరి ఈ శిక్షణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి 83 వేల రూపాయలు ఖర్చు అవుతాయి.

బరౌని పెట్రోలు శుద్ధి కర్మాగారం

పైప్‌లైన్ దెబ్బతినడం మూలంగా మూసివేత

గౌహతి, అక్టోబర్ 18— బరౌనివద్ద ప్రభుత్వ రంగంలోని పెట్రోలు శుద్ధి కర్మాగారాన్ని మొన్న రాత్రి తెల్లవారుఝామున మూడు గంటలనుంచి మూసివేశారు, నహర్‌కాటియా — బరౌనీల మధ్య పెట్రోలును బ్రద్దలు కావడం మూలంగా ఈ ఫ్యాక్టరీని మూసివేసినట్టు నిన్న ఇక్కడ అధికారవర్గాలు తెలిపింది

అక్టోబర్ నాలుగవ తేదీన అకస్మాత్తుగా వచ్చిన వరద మూలంగా ఏడు వందల ఇరవై మైళ్ళ పొడవు వున్న ఆ పైప్‌లైన్ టీస్టా వంతెన వద్ద దెబ్బతిన్నది.

బీహార్ కాంగ్రెస్‌లోని ప్రత్యర్థివర్గం అక్టోబరు 16 వ తేదీన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పను ఢిల్లీలో కలుసుకొని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అక్రమంగా ప్రవర్తిస్తున్నట్టు ఫిర్యాదు చేసింది.

మంత్రుల సంఖ్యపై గరిష్ఠ పరిమితి

50 కి మించరాదని శ్రీ మధులిమాయే సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 — రాష్ట్రాలలో గాని, కేంద్రంలో కాని మంత్రుల గరిష్ఠ సంఖ్య 50 కి మించరాదని సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే సూచించారు.

పార్టీల మార్పుడి విరోధం సమస్యపై ఏర్పడిన అఖిలపక్ష కమిటీకి పంపిన విరసన లేఖలో రెండు సభలు వున్న రాష్ట్రాలలో దిగువసభ సంఖ్యలో మంత్రుల సంఖ్య నూటికి 11 వంతులు, ఒక సభవున్న రాష్ట్రాల విషయంలో మంత్రుల సంఖ్య ఆ సభలో సభ్యుల సంఖ్యలో నూటికి పదివంతులు మించరాదని నిర్ణయించాలన్న హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ సూచనతో ఆయన ఏకీభవించారు.

ఆ కమిటీలో మెజారిటీ సభ్యులు మంత్రుల సంఖ్యకు ఎరిమితి శ్రీ చవాన్ సూచించినదానికంటె తక్కువ వుండాలని అభిప్రాయం వ్యక్తంచేసినట్టు ఆయన వెల్లడించారు.

ఈ విషయంలో లోకసభ్యులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేసినట్టు ఆయన చెప్పారు.

మంత్రుల సంఖ్య 45 కు మించలేదని తాను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నట్టు శ్రీ లిమాయే పేర్కొన్నారు.

మంత్రుల సంఖ్య విషయంలో ప్రధాని లేదా ముఖ్యమంత్రులకు స్వేచ్ఛ కల్పిస్తున్న రాజ్యాంగం 75, 164 అర్టికల్స్‌ను సవరించాలని ఆయన సూచించారు.

ప్రధానికాని, ముఖ్యమంత్రికాని దిగువ సభకు ఎన్నికైన సభ్యుడై వుండాలని కూడా శ్రీ మధులిమాయే పేర్కొన్నారు.

శాసనసభను రద్దుచేసే హక్కు ప్రధానికాని, ముఖ్యమంత్రికాని వుండరాదని ఎస్. ఎస్. పి. నాయకుడు సూచించారు.

క్విలన్‌లో నల్లజెండాల ప్రదర్శన

క్విలన్, అక్టోబర్ 18— సెప్టెంబర్ 19 వ తేదీ సమ్మె జరిగినప్పటినుంచి టెలిఫోన్ సర్వీస్ అసంతృప్తికరంగా వుంటున్నందుకు విరసన సూచకంగా ఇక్కడి ప్రధాన వర్తకకేంద్రం వద్ద పెక్కు దుకాణాలముందు నల్లజెండాలు ప్రదర్శించారు.

ట్రంక్‌కాల్స్, లోకల్‌కాల్స్ చేయడానికి ఎదురవుతున్న ఇబ్బందుల దృష్ట్యా తాము ఎంతో నష్టపడవలసి వస్తున్నదని వర్తక సంఘంవారు పేర్కొన్నారు.

టెలిఫోన్‌సర్వీస్ మామూలుగావనిచేసేట్టు చూడాలని, అంతవరకు టెలిఫోన్ బిల్లుల వసూలు నిలివివేయాలని కోరుతూ వారు తంతి తపాలాశాఖవారికి విజ్ఞప్తి చేశారు.

అజాద్‌హింద్ ప్రభుత్వం రజతోత్సవాలు

వైభవంగా జరపడానికి హైదరాబాద్‌లో ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ అక్టోబరు 18— ప్రాంతీయ అజాద్ హింద్ ప్రభుత్వ నిర్మాణ దినం రజితోత్సవాల సందర్భంగా 21వ తేదీనాడు బ్రహ్మాండమయిన ఊరేగింపు, బహిరంగ సభ జరపడానికి ప్రయత్నాలు చేస్తున్నారు

దీని నిమిత్తం ఏర్పాటయిన కమిటీ ఈ ప్రయత్నాలు చురుకుగా చేస్తున్నది.

కమిటీ చైర్మన్, రాష్ట్ర జనసంబంధ శాఖమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 21 వ తేదీతో పూర్తిఅయే వారంరోజుల కార్యక్రమం గురించి పత్రికా విలేకరుల సమావేశంలో వివరించారు.

ఆటలలోను, సాంస్కృతిక కార్యక్రమాలలోను ఇప్పటికే పోటీలు ప్రారంభమైనాయి. 21 వ తేదీ నాడు ప్రభాతభేరి, పతాక వందనం, బహిరంగ సభలు వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేశారు.

నేతాజీ, ఆజాద్ హింద్ ప్రభుత్వం, ఫౌజ్‌లకు సంబంధించిన చిత్రాలు, గ్రంథాల ప్రదర్శనం జరుగుతుంది.

పోలీసులు, హోంగార్డులు, ఎన్. సి. సి. స్కౌట్స్, గైడ్స్, క్రీడాకారులు, సేవా దళాలతో బ్రహ్మాండమయిన ఊరేగింపు జరుగుతుంది, ఈ ఊరేగింపు అబిడ్స్‌వద్ద ప్రారంభమయి బహిరంగ సభ జరిగే ఎస్పీ విగ్రహం వరకు వుంటుంది.

ఉదయం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నికింద్రాబాద్‌లోని నేతాజీ సుభాస్ చంద్రబోస్ విగ్రహానికి పూలదండవేసి, గౌరవ వందనం స్వీకరిస్తారు.

నగరంలోని పలుప్రాంతాలలో జనసంబంధశాఖవారు తలనిచిత్రాలు ప్రదర్శిస్తారు.

ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది.

అక్టోబర్ 20 వ తేదీన శ్రీ కాకాని వెంకటరత్నం, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని తెలుగులో ప్రసంగిస్తారు. డాక్టర్ సురేష్ చంద్ర అక్టోబర్ 21 న ఇంగ్లీషులో ప్రసంగిస్తారు. డాక్టర్ సయ్యద్ జఫర్ ఉర్దూ ప్రసంగం 23 వ తేదీ, శ్రీ రాజా కిషోర్ పాండే హిందీ ప్రసంగం 24 న ప్రసారం చేస్తారు.

సోషలిస్టు శక్తుల సమైక్యతా కృషి

పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం సమీక్షించే సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 18— దేశంలోని సోషలిస్టు శక్తులను సంఘటితపరచడంలో పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. జి. గోరే చేస్తున్న ప్రయత్నాల అభివృద్ధిని గురించి నవంబరు 8 వ తేదీనుంచి న్యూఢిల్లీలో జరిగే ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో సమీక్షిస్తారు.

సోషలిస్టు శక్తులను సంఘటితపరచడానికి జూన్ నెలలో నిర్ణయించినప్పటి నుంచి, ఇంతవరకు కేరళలో సంయుక్త సోషలిస్టు పార్టీతోను, బీహార్‌లోని లోక్ తాంత్రిక్ దళ్‌తోను, జమ్ము, కాశ్మీర్‌లోని నేషనల్ కాన్ఫరెన్స్‌తోను శాసనసభలలోను, వెలుపల కలసి ఎన్నికచేయడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నది.

కార్యవర్గ సమావేశానికి ఈ పార్టీం రాష్ట్ర ప్రతినిధులను ఆహ్వానించవచ్చు.

కార్యవర్గం సమావేశం ముందున్న ప్రధాన సమస్య సి.ఎస్.పి., ఎస్.ఎస్.పి. విలీనీకరణ సమస్య.

ఎస్. ఎస్. పి. సమావేశం

పార్టీ వార్షిక మహాసభలు ఇండోర్‌లో గాని లేక భోపాల్‌లోగాని డిసెంబరు 22 నుంచి మూడు రోజులపాటు జరపాలని నేడిక్కడ ప్రారంభమైన సంయుక్త సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వ నిర్బంధ చర్యలకు విరసగా కార్మిక సంఘాల రాజకీయ పార్టీల ప్రతినిధులందరు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీల నుంచి రాజీనామా చేయాలని కూడా ఆ సమావేశంలో తీర్మానించారు ప్రభుత్వ ఎగ పాలింపు చర్యలను ఖండిస్తూ కూడా తీర్మానించారు.

కేంద్ర మంత్రులకు వ్యతిరేకంగా నల్లజెండాల ప్రదర్శనలు జరపమని రాష్ట్రశాఖలను మరొక తీర్మానంలో కోరారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 18— అంతర్జాతీయ పార్లమెంటరీ టెక్నికల్ అసోసియేషన్ కార్యనిర్వాహక బోర్డు సభ్యురాలుగా భారత దేశం ఎన్నికైనది.

నాగవిద్రోహులచే ముగ్గురు భద్రతాదళ అధికారుల కాల్చివేత

కోహిమా, అక్టోబర్ 18— సెప్టెంబర్ మొదటి వారం నుంచి కనపడకుండా పోయిన భారతీయ భద్రతాదళాలకు చెందిన ముగ్గురు అధికారులను నాగ విద్రోహులు కాల్చి చంపివేశారు.

ఈ విషయాన్ని, తమ అధికారులను అపహరించుకుపోయినట్టు భారతీయ సైన్యం చేసిన ఫిర్యాదుపై విచారణ జరుపుతున్న శాంతి పరిశీలక బృందం కన్వీనర్ డాక్టర్ ఎం. ఆరామ్‌కు నాగ విద్రోహులు వ్రాసిన లేఖలో తెలియజేశారు.

ఆ ముగ్గురు ఉద్యోగులు తమ సైనిక శిబిరం అయిన చాఖాసాంగ్ ప్రాంతంలో కనిపించారని, సవాల్ చేయగా పారిపోవడానికి ఆ ముగ్గురు ప్రయత్నించారని. అందుపై ఆ శిబిరంలోనివారు కాల్పులు జరపగా ఆ ముగ్గురు చనిపోయినట్టు నాగ విద్రోహులు వ్రాసిన లేఖలో తెలియజేశారు.

ఆ ఉద్యోగులలో ఒకరు లెఫ్టినెంట్, మిగిలిన ఇద్దరు జూనియర్ కమిషన్డ్ ఉద్యోగులు

పార్టీ రాజకీయాలకు అతీతంగా స్పీకర్ పదవి

ఎస్. ఎస్. పి. జాతీయ కార్యవర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18— దేశంలోని శాసన సభల స్పీకర్ పదవులను పార్టీ రాజకీయాలకు అతీతంగా ఉంచాలని సంయుక్త సోషలిస్టు పార్టీ నిన్న ఇక్కడ నిర్ణయించింది.

స్పీకరుగా ఎన్నికైన వెంటనే తన పార్టీతోవున్న సంబంధాలు త్రెంచుకొన్న వ్యక్తికి వ్యతిరేకంగా, ఏ ఎన్నికలలోనైనా పోటీ చేయకూడదని ఆ పార్టీ జాతీయకార్యవర్గం నిన్న ఇక్కడ నిర్ణయించింది.

మిగిలిన పార్టీలుకూడా యీ విధానాన్ని అనుసరించాలని విజ్ఞప్తి చేసింది.

లోకసభ స్పీకరు, గోవా శాసనసభ స్పీకరు లిద్దరు మాత్రమే, ప్రస్తుతం మద్దతు ఇవ్వదగినవారని కూడా కమిటీ ప్రకటించింది.

స్పీకర్ పార్టీ రాజకీయాలకు అతీతంగా వుండాలనే సంప్రదాయం భారతదేశంలో లేదనే కారణంతో మద్రాసు శాసనసభ స్పీకర్ శ్రీ ఎస్. వి. ఆదిత్యన తన పదవికి ఆటీవల రాజీనామా యిచ్చారు.

జాతీయ కమిటీ, కేంద్ర పార్లమెంటరీ పార్టీల రెండు రోజులపాటు జరిగిన సంయుక్త సమావేశం నిన్న ముగిసింది.

బెంగాల్, బీహార్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్‌లలో జరగబోయే మధ్యంతరం ఎన్నికలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలను కూడా ఆ సమావేశంలో చేశారు.

ఆ నాలుగు రాష్ట్రాలలోను ఎన్నికల సర్దుబాట్లు అంతిమంగా చేసుకొనడానికి యీ నెలాఖరువరకు గడువుపెట్టారు. గత సాధారణ ఎన్నికలలో ఏ నియోజకవర్గంలో ఏ కాంగ్రెసేతర అభ్యర్థి ఎక్కువ ఓట్లు తెచ్చుకుంటే, ఆ స్థానంలో ఆ పార్టీ అభ్యర్థిని నిలబెట్టాలనే ప్రాతిపదికపై ఇతర పార్టీలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకుంటుంది.

నవంబరు ఒకటవ తేదీలోపల ఎన్నికల సర్దుబాట్లు కుదరని రాష్ట్రాలలో ఎస్. ఎస్. పి. స్వతంత్రంగానే పోటీ చేస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌సేవక్ యాదవ్ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్‌లో నాలుగు లేక అయిదు స్థానాలు ఇంకా తమ పార్టీకి కేటాయించాలని బిక్య సంఘటనను కోరతామని కూడా ఆయన చెప్పారు. బిక్య సంఘటన నాయకులతో సంప్రతింపులు జరపడానికి శ్రీ రాజ్‌నారాయణ్‌ను నియమించారు.

సాబా సమస్య

కౌలాలంపూరు, అక్టోబరు 18— సాబా మలేసియాలో అంతర్భాగమని గుర్తించనంత వరకు పిలిప్పైన్స్‌తో సంప్రతింపులు జరిపే ప్రసక్తి లేదని మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ నేడు స్పష్టపరిచారు.

మలేసియా ప్రధాని పార్లమెంటులో ఈ ప్రకటన చేశారు. సమితి జనరల్ అసెంబ్లీలో పిలిప్పైన్స్ ప్రతినిధి ప్రసంగం మలేసియాలో ఉద్రేకాలను రెచ్చగొట్టిందని శ్రీ టుంకు అన్నారు.

కేంద్ర ఉద్యోగుల వివాదం సమస్య

ప్రధానికి ఏడుగురు పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 18 — కేంద్ర ప్రభుత్వోద్యోగుల వివాదంలో జోక్యం కలిగించుకోవలసిందని కోరుతూ ఏడుగురు పార్లమెంటు సభ్యులు మొన్న ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

సంతకాలు చేసినవారిలో శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ ఎస్. సి. దబర్జీ, శ్రీ త్రిదీప్ చౌదరీలు కూడా ఉన్నారు.

తంతితపాలా శాఖాధికారి విజ్ఞప్తి

తమ విధుల నిర్వహణలో క్రమశిక్షణతోను, సర్వీసులు సాపీగా పనిచేయడానికి వీలుగాను పనిచేయవలసిందని తంతి తపాలా శాఖ డైరెక్టరు జనరల్ ఉద్యోగులను కోరారు.

అన్ని అధీన శాఖలకు పంపించిన సర్క్యులర్‌లో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. సమ్మెలో పాల్గొన్నవారికి కేంద్ర ప్రభుత్వం ఏవైన రాయితీలు ప్రకటిస్తే, ఇప్పుడు క్రమశిక్షణ పాటించనివారికి అవి వర్తించవని ఆయన సర్క్యులర్ తెలియజేశారు.

కేరళలో అంతరాయం

తిరువేంద్రం, అక్టోబర్ 18— తిరువేంద్రం, ఆల్వేలలో ఉద్యోగుల ప్రదర్శనలు, బెదిరింపులు చేయడంతో కేరళలోని కొన్ని ప్రాంతాలలో తంతి తపాలా సర్వీసులకు అంతరాయం కలిగినట్టు ఇక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఢిల్లీలో తపాలా సర్వీసులు మామూలుగా పనిచేస్తున్నట్టు అధికారులు తెలియజేశారు.

ఢిల్లీలో లక్ష మంది నిరశనదీక్ష

న్యూఢిల్లీ, అక్టోబర్ 18— రాజధాని నగరంలో నేడు లక్ష పాతిక వేల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు మొన్న తమ కార్యాలయాలలోను, వెలవల, ఇళ్ళవద్ద నిరశనదీక్షలో పాల్గొన్నట్టు ఉద్యోగుల సంఘాలు తెలియజేశాయి.

గత అరురోజులుగా నిరశనదీక్ష వహిస్తున్న నలుగురు కేంద్రోద్యోగుల నాయకుల ఆరోగ్యం క్షీణించినట్టు బయట కోల్పోయినట్టు అందులో యిద్దరు వాంతియా, జ్వరంతో బాధపడుతున్నట్టు తెలుస్తున్నది.

హోంశాఖ మంత్రి కార్యాలయముందు దిన్న ఉద్యోగులు పెద్ద ప్రదర్శన జరిపారు.

నిరశనదీక్షలో పాల్గొన్నప్పటికీ ఉద్యోగులందరూ కార్యాలయాలలో మామూలుగానే పనిచేశారు.

కేరళ ప్రభుత్వం ఆహార మంత్రిత్వశాఖ

శ్రీమతి గౌరి నుంచి శ్రీఇబిచిబవ స్వీకరించనున్నట్టు వార్త

త్రివేంద్రం, అక్టోబర్ 18— కేరళ ప్రభుత్వ ఆహార మంత్రిత్వశాఖను శ్రీమతి కె. ఆర్. గౌరి నుంచి రవాణాశాఖ మంత్రి శ్రీ ఇబిచిబవ స్వీకరిస్తాంని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

శ్రీమతి గౌరి ప్రస్తుతం రెవిన్యూ, న్యాయ, ఆహార శాఖలను నిర్వహిస్తున్నారు

దీనికి సంబంధించిన అధికార ప్రకటన త్వరలో వెలువడగలదని భావించబడుతున్నది.

సెలెక్టు కమిటీ దగ్గర వున్న భూసంస్కరణల బిల్లుకు అధిక శ్రద్ధ చూపడానికి శ్రీమతి గౌరి ఆహార శాఖను వదలుకొంటున్నట్టు తెలుస్తున్నది.

ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ మెడిసిన్, రిహాబిలిటేషన్

హాజీ అలీ పార్కు, క్లాత్ రోడ్డు
మహాలక్ష్మి, బొంబాయి - 34

అర్హులయిన వైద్య వృత్తిదారులకు ఈ ఇన్స్టిట్యూట్‌వారు ఫిజికల్ మెడిసిన్, రిహాబిలిటేషన్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సు నిర్వహిస్తారు. ఈ కోర్సు 1968 నవంబర్ నాలుగవ తేదీన ప్రారంభిస్తారు.

కోర్సు వ్యవధి :— ఆరు వారాలు. కోర్సుకు ఎటువంటి ఫీజు చెల్లించనక్కరలేదు. బొంబాయిలో భోజన వసతి సౌకర్యాలు అభ్యర్థులే స్వయంగా సమకూర్చుకొనాలి

కోర్సు జరిగే కాలంలో నెలకు రూ. 200 చొప్పున అయిదు స్కాలర్‌షిప్పులు ఇవ్వబడతాయి ఉద్యోగంలో వున్న అభ్యర్థులు తమ యజమానులనుంచి "నో అబ్జెక్షన్" సరిఫికెట్లు చూపాలి

దరఖాస్తు ఫారాలను ఇన్స్టిట్యూట్ నుంచి పనిచేయు కాలంలో పొందవచ్చును. లేదా పోస్టు ద్వారా తెప్పించుకొనవచ్చును

davp 550 (86) IV/68

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 42

Applications are invited for undermentioned posts. Age as on 1 1 68 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1 1 64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11 64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1 1 64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs 2 for Scheduled Castes and Scheduled Tribes) 18th November, 1968 (2nd December, 1968 for applicants from abroad and for those in the Andamans & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S No 8 permanent but appointment on temporary basis Posts at S Nos 3, 4, 5 and 7 temporary but likely to be retained on permanent basis Post at S No 1 temporary but likely to continue indefinitely. Posts at S Nos. 2 and 6 temporary but likely to continue

Posts at S Nos. 2 and 5 reserved for Scheduled Castes candidates if such suitable candidates available, otherwise to be treated as unreserved.

1. One Director General, Factory Advice Service & Labour Institutes, Ministry of Labour, Employment & Rehabilitation. Pay Rs 2000—125—2250. Age 50 years and below. Qualifications essential (i) Degree in Engineering or Master's degree in Science of a recognised university or equivalent (ii) About fifteen years' experience of which about seven years should be in a responsible administrative position in an organisation concerned with training, education and research in safety and health, productivity and allied matters like job analysis and work study and other human problems of industry such as work physiology and industrial psychology. (iii) Experience of running of management training courses and management consultancy services.

2. One Assistant Professor in Mechanical Engineering (Experimental Stress Analysis), Delhi College of Engineering, Delhi. Pay Rs 700—40—1100—50/2—1250 Age 45 years and below Qualifications essential (i) Bachelor's degree in Mechanical Engineering/Applied Mech. Aeronautical/Civil Engineering of a recognised university or equivalent. (ii) About five years' professional or research and teaching experience in experimental stress analysis. OR (i) A post-graduate degree in Mechanical Engineering/Applied Mech. Aeronautical Engineering/Civil Engineering with a thesis/dissertation in experimental stress analysis (including photo elasticity). (ii) About two years' teaching experience in the subject of experimental stress analysis.

3. One Lecturer in Electronics, Apprentice Training School, E.M.E. Bhopal, Ministry of Defence. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950 Age 40 years and below Qualifications essential (i) Degree in Electronics Engineering of a recognised university or equivalent. (ii) About one year's teaching experience at degree level or research work or practical experience

4. One Lecturer in Mechanical Engineering, Apprentice Training School, E M.E. Bhopal, Ministry of Defence. Pay Rs 400—400—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) Same as (ii) in item 3 above.

5. One Lecturer in Automobile Engineering, Apprentice Training School, E.M.E. Bhopal, Ministry of Defence. Pay Rs 400—400—450—30—600—35—670—EB—35—950 Age 40 years and below Qualifications essential (i) Degree in Mechanical Engineering with Automobile Engineering as one of the subjects of a recognised university or equivalent. (ii) One year's teaching experience at degree level or research work or practical experience.

6. One Senior Investigator, Department of Social Welfare. Pay Rs 325—15—475—EB—20—575. Age 30 years and below Qualifications essential (i) Master's degree in Social Work, Economics, Sociology or Social Anthropology with specialisation in research and statistics. (ii) About two years' experience of participation in surveys/research in the field of social welfare, including analysis of data and preparation of reports.

7. One Psychologist, Mental Hospital, Government of Goa, Daman & Diu. Pay Rs. 325—25—500—30—590—EB—30—800. Age 35 years and below. Qualifications essential (i) Second class Master's degree in Psychology of a recognised university (ii) Post graduate diploma in Clinical Psychology or diploma in Guidance Psychology. (iii) Experience in clinical set up, i e, child guidance clinic or mental hygiene clinic of three years.

8. One Assistant Engineer (Radio), Department of Lighthouses & Lightships, Ministry of Transport & Shipping. Pay Rs 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential (i) Degree in Telecommunication Engineering/Electrical Engineering with Radio Communication as a special subject of a recognised university. (ii) About one year's experience in the wireless field including installation and maintenance of wireless transmitters, receivers, automatic relay systems. OR (i) Diploma in Electrical Engineering with Telecommunications as a special subject of a recognised institution. (ii) About seven years' practical experience in the wireless field including installation and maintenance of wireless transmitters, receivers, automatic relay systems.

560(30)/68

ఆస్తమా వ్యాధి పూర్తిగా బాగైనది

వైద్యశ్రీ గ్రంథే రఘురామగుప్త గారికి,

అమరజ్యోతి ప్రొడక్ట్స్
మార్కాపురం, కర్నూలుజిల్లా, ఆం.ప్ర.
P.B. NO. 26. ఫోన్ : 22.

విషయమేమి :

నమస్కారములు! నా భార్యయగు శ్రీమతి పద్మావతి 3 సంవత్సరములుగా ఆస్తమా వ్యాధితో బాధపడుచుండెడిది. ఆమెకు ఆయాసము, దగ్గు, పిల్లికూతలు ఉండినవి. మీ దయవలన తమవద్ద ఔషధము సేవించిన వెంటనే ఆమె వ్యాధి గుణమైనది. మొత్తముపై మీవద్ద 6 మాసములు ఔషధం సేవించితిమి. వ్యాధి పూర్తిగా గుణమైనది. మీకు మా కృతజ్ఞతలు.

S. A. భాదర్,
ఇనస్పెక్టర్, సెంట్రల్‌ఎక్సైజు, నంద్యాలP.O.
కర్నూలు జిల్లా, A. P.

డా॥ గ్రంథే రఘురామగుప్త

వైద్యశేఖరా !

నమస్కారములు. నేను 10 సంవత్సరముల నుండి తీవ్రముగా ఆస్తమా వ్యాధిలో బాధపడుచుండినవి. ఆయాసము, పిల్లికూతలు, దగ్గు నన్ను ఎంతో బాధించినవి. జీర్ణశక్తి పూర్తిగా చెడ్డదిన్నది. మీరు నన్ను పరీక్షిచేసి ఔషధము ప్రారంభించితిరి. మొదటి వారములోనే ఎంతో నెమ్మది కలిగించినది. ఇప్పుడు నాకు ఆస్తమా వ్యాధి ఏమాత్రము కూడా లేదు. మీ ఋణము నేను ఎప్పటికీ తీర్చుకోలేను. పరమేశ్వరుడు మీకు ఆయురారోగ్య బిశ్వర్యముల నొసగుగాక.

G. M. శ్రీనివాసులుశ్రేష్ఠి,
L.I.C. ఏజంట్, కొత్తపేట, చంద్రగిరి పోస్టు, చిత్తూరుజిల్లా, ఫోన్ నెం. 41.

కేటలాగుకై 25 పైసల స్టాంపులు కంపెనీకి పంపండి.

మైసూరు మంత్రులకు ఆదివారం సెలవు

శ్రీ వీరేంద్రపాటిల్ ప్రకటన

బెంగుళూరు అక్టోబర్ 17 — మైసూర్ మంత్రులు ఇక నుంచి ఆదివారంనాడు వారాంతం సెలవు తీసుకుంటారు

ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడిక్కడి పత్రికలవారితో మాట్లాడుతూ ఆదుకోజాలు కష్టంని ఎవిచేసి ఒక రోజు సెలవు తీసుకొనవలసిందిగా తన సహచరులను కోరినట్లు తెలియజేశారు

సమర్థంగా ఎనిచేయడానికి ఇది అవసరమని చెప్పా...

పర్యటనలోవున్న మంత్రులు ఆదివారంనాటికి రాజధానికి తిరిగి రావడానికి యత్నించాలని. అన్నారు ఉద్యోగులు ఆదివారం సెలవు తీసుకొనడానికి అవకాశం వుంటుందని శ్రీ వీరేంద్ర పాటిల్ తెలియజేశారు.

రాష్ట్రపతితో ప్రధాని ఇందిర చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 17—ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్‌తో దాదాపు 20 నిమిషాల పాటు చర్చలు జరిపారు.

కేంద్ర మంత్రివర్గంలో మార్పులు తప్పవని ఇక్కడ వదంతులు వ్యాపించినవి.

అయితే రాష్ట్రపతితో ప్రధాని చర్చలకు దానికి ఎట్టి సంబంధంలేదని అభిజ్ఞవర్గాల వారు చెబుతున్నారు.

"పఠాన్ కోటలో పోలీసు కాల్పులు సమర్థనీయమే"

దర్యాప్తు జరిపిన మేజిస్ట్రేట్ తమ నివేదికలో వెల్లడి

చండీఘర్, అక్టోబరు 17— సెప్టెంబర్ 19వ తేదీన పఠాన్‌కోటలో అయిదువందల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమూహంపై పోలీసులు కాల్పులను విచారణ జరిపిన మేజిస్ట్రేట్ సమర్థించారు.

దర్యాప్తు నివేదికను పంజాబ్ గవర్నర్ శ్రీ డి. సి. పవాటే ఆమోదించారు. దీనిని నేడు పత్రికలకు విడుదలచేశారు.

పదురై జిల్లా ఎయిడెడ్ పాఠశాలల నిర్వాహకుల సంఘం అక్టోబరు 16వ తేదీన ఏర్పాటుచేసిన సభలో ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కోరుతూ సామూహిక ప్రార్థన జరిపారు.

కాశ్మీరు సమస్యకు పరిష్కార మార్గాల అన్వేషణ పోయిదా

—షేక్ అబ్దుల్లా సదస్సు తీర్మానం

శ్రీనగర్ అక్టోబర్ 17— సదస్సు చివరటి సమావేశం జరిగేవరకు కాశ్మీరు సమస్యకు పరిష్కార మార్గాల అన్వేషణను వాయిదావేయాలని షేక్ అబ్దుల్లా ఏర్పాటుచేసిన రాష్ట్ర ప్రజా సదస్సు తీర్మానించింది

తీర్మానాన్ని ఆమోదించిన పిదప ఆరు రోజులుగా జరుగుతున్న సదస్సు ముగిసింది.

కాశ్మీరు సమస్యకు శాంతియుతమైన, ప్రజాస్వామ్యయుతమైన, సహేతుకమైన పరిష్కారమార్గాన్ని అన్వేషించడానికి సదస్సులో వాల్లొన్న సభ్యులు సూచించిన అంశాలను, ప్రతిపాదనలను క్రమంగా పరిశీలించడానికి 12 మంది సభ్యులు గల సౌహార్ద సంఘానికి సదస్సు అధికారమిచ్చింది.

అవామీ కమిటీ అధ్యక్షుడు మీర్వాజీ ఫరూఖ్ సదస్సులో ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, "అన్ని ప్రాంతాల ప్రయోజనాలను దృష్టిలో పుంచుకొని" చేసే పరిష్కారం రాష్ట్రప్రజలకు ఆమోదయోగ్యం కాగలదని పునరుద్ఘాటించారు.

షేక్ అబ్దుల్లా ప్రకటన

కాశ్మీర్ ప్రజలకు స్వయంనిర్ణయాధికారం హక్కును సాధించడానికి దౌర్జన్యయుతమైన ఆందోళన కాని, సత్యాగ్రహాన్ని కాని ప్రారంభించే అవకాశం లేదని షేక్ అబ్దుల్లా నేడు స్పష్టంచేశారు.

జమ్మూ, కాశ్మీర్ ప్రజల సదస్సు ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ, "మన సూచించే పరిష్కారమార్గం ఇండియా అంగీకరించకపోయినప్పటికీ, మన సహోదరులపై ఏ విధంగా పోరాటం జరపగలం? వారు మనకు విదేశీయులు కాదు" అని షేక్ అబ్దుల్లా పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజలు సమైక్యంగా అంగీకార యోగ్యమైన సంస్కారాన్ని సాధించినట్లయితే, పోరాటం జరపవలసిన అవసరమే వుండబోదని, ఎందుకంటే అట్టి పరిష్కారాన్ని ఇండియా, పాకిస్తాన్ తక్కిన ప్రపంచం కూడా విధిగా అంగీకరించాలని షేక్ అబ్దుల్లా స్పష్టంచేశారు.

తాను ఆశించినదానికంటే ఎక్కువ పరిష్కారాన్ని సదస్సు సాధించినట్టు ఆయన చెప్పారు.

"తమ పోరాటంలో కొత్తదేశకు జమ్మూ, కాశ్మీర్ ప్రజలు చేరుకొన్న ఈ సదస్సు చరిత్రాత్మకం కాగలదు" అని షేక్ అబ్దుల్లా పేర్కొన్నారు.

చైనా వెళ్ళడానికి 300 మంది నాగ విద్రోహుల యత్నం

భద్రతా దళాలు విఫలం చేసిన ఉదంతం

ఇంఫాల్, అక్టోబర్ 17— చైనాలో గెరిల్లా శిక్షణకు, ఆయుధ సహాయం పొందే నిమిత్తం ఎగువబర్మా సరిహద్దును దాటడానికి సుమారు 300 మంది నాగవిద్రోహులు చేసిన ప్రయత్నాలను భద్రతాదళాలు ఇటీవల విఫలం చేసినట్టు నెడిక్కడకు చేరిన అధికార వార్తలు తెలుపుతున్నవి.

ఇక్కడకు అందిన మరొక వార్త ప్రకారం "ఫెడరల్ సైన్యం" అధివతిగా చెప్పుకొంటున్న జనరల్ అంగామీ నాయకత్వంలో వేయిమంది నాగాలు చైనాలో సంవత్సరం వాటు శిక్షణ పొందిన పిదప నాగభూమికి తిరిగి వస్తున్నట్టు తెలుస్తున్నది. నాగభూమిలోనికి వారు జట్టులుగా రావడానికి ప్రయత్నిస్తున్నారు.

మనిలాతో చర్చలకు ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ పరతు

సాబాను మలేసియాలో భాగంగా గుర్తించాలని స్పష్టీకరణ

కౌలాలంపూర్, అక్టోబర్ 17— ఫిలిప్పీన్స్‌తో చర్చలు జరపాలంటే సాబా మలేసియాలో భాగంగా ఫిలిప్పీన్స్ ముందుగా ఆమోదించాలని ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ నేడు స్పష్టం చేయడంతో రెండు దేశాలమధ్య మంత్రుల స్థాయిలో చర్చలు జరిగే అవకాశాలు మృగ్యమైనవి.

సాబా సంక్షోభంపై రెండున్నర రోజుల పాటు జరిగిన చర్చను ముగిస్తూ సాబాను మలేసియాలో భాగంగా గుర్తించినప్పుడు మాత్రమే ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి రామోస్‌తో ఉప ప్రధాని టున్ రజాక్ చర్చలు జరపగలరని ఆయన అన్నారు.

సాబాను మలేసియాలో భాగంగా గుర్తించని పక్షంలో తాను ఎవరితోను చర్చలు జరపబోనని హర్షధ్వానాల మధ్య టుంకు అబ్దుల్ రహ్మాన్ ప్రకటించారు.

సాబా విషయంలో ఫిలిప్పీన్స్ వాదనను తిరస్కరిస్తూ మలేసియా పార్లమెంటు ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించింది.

రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు

పంటలకు ఉపయోగకరమైనవని రెవిన్యూ మంత్రి వివరణ

హైదరాబాద్, అక్టోబరు 17—అక్టోబరు మొదటివారంలో కురిసిన వానలు మొదటి పంటకు సహాయకారి కావడమేకాక రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో రెండవ పంటకు విత్తనాలు కూడా అవసరమైందని సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ వి. బి. రాజు అన్నారు.

ఇటీవల ఏదో వర్షాలుపడినా అకాలంగాను అల్పంగాను కురిసినందువలన ప్రయోజనం ఏమీలేకపోయిందని ఆయన పేర్కొన్నారు.

పంట మొక్కలు కుసుమించే ఆగస్టు నెలలో సగటు వర్షపాతం మామూలు కన్న 79 శాతం కన్న తక్కువగా వున్నదని శ్రీ రాజు చెప్పారు.

కడచిన నాలుగు నెలలలోను వర్షపాత వివరాలను ఇస్తూ ఈ వర్షాలే లేకపోతే పంటల భవితవ్యం కొంత అనిశ్చితంగా వుండేదని ఆర్థిక వ్యవస్థలోని ఇతర అంశాలపైన కూడా ప్రభావం వుండేదని ఆయన వివరించారు.

అఖిల భారత కాంగ్రెసు మహాసభ

న్యూఢిల్లీ, అక్టోబర్ 17— అలిండియా కాంగ్రెసు మహాసభ వచ్చేజనవరిలో అంబాలాలో కాని, హిస్సార్‌లో కాని జరుగుతుంది

ఈ మహాసభస్థలిని గురించి హరియానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ నేడుకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పతో చర్చించారు.

స్థలం విషయంలో ఈ నెలాఖరులోగా నిర్ణయంగైకొనాలని శ్రీ బన్సీలాల్ సు కాంగ్రెసు అధ్యక్షుడు కోరారు.

కాశ్మీర్ సమస్యపట్ల అబ్దుల్లా వైఖరి

శ్రీ బాజ్‌పాయ్ విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబర్ 17—కాశ్మీర్ సమస్యపై షేక్ అబ్దుల్లా నిర్మాణాత్మక వైఖరిని అవలంబించగలరని భావించినవారికి శ్రీనగర్‌లో జరిగిన సదస్సులో ఆయన ప్రసంగం "కనువిప్పు" కాగలదని జనసంఘం అధ్యక్షుడు శ్రీ వి. వి. బాజ్‌పాయ్ అన్నారు.

అమ్మరీఖాన్ పార్కులో పిన్న ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తు ఆయన పై విధంగా అన్నారు.

ఆ సమావేశంలో ఫిల్లి పాదుల తరపున ఆయనకు లక్ష రూపాయల పర్సు బహూకరించారు

మాస్కోలో భారత నౌకా వాణిజ్య మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు చర్చలు

మాస్కో, అక్టోబర్ 17— భారత నౌకా వాణిజ్య మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నేడిక్కడ సోవియెట్ విదేశ వాణిజ్యం, నౌకాశ్రయ మంత్రులతోను ఉద్యోగులతోను చర్చలు జరిపారు.

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు సోవియెట్ నౌకా వాణిజ్య మంత్రి శ్రీ చికేవ్, విదేశ వాణిజ్య శాఖ ఉపమంత్రి ఎస్. ఎల్. స్మెల్యాకావ్‌లతో చర్చలు జరిపారు.

వారు పరస్పరం అసక్తిదాయకమైన అంశాలను గురించి, రెండుదేశాల ఆర్థిక సంబంధాలను పటిష్టం చేసుకోవడానికి గైకొనవలసిన చర్యలను గురించి చర్చించారు.

"సమ్మె చేసిన సిబ్బంది పట్ల కక్షతో వ్యవహరించబోము"

19 నాటికి కోర్కెలను ఆమోదించకపోతే ఆత్మాహుతి

గుంటూరులోని ముగ్గురు కేంద్రం ఉద్యోగుల హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 17 — ఉద్యోగుల కోర్కెలం విషయమై ఈ నెల 19 వ తేదీకల్లా అనుకూలమైన నిర్ణయాన్ని ప్రభుత్వం గైకొనకపోతే తాము ఆత్మాహుతి చేసుకొనగలమని గుంటూరులో ముగ్గురు కేంద్ర ప్రభుత్వోద్యోగులు హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి నేడీ విషయాన్ని ముఖ్యమంత్రి నివాసం సమీపంలో జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమావేశంలో వెల్లడించారు.

ఉద్యోగులు తరువాత ముఖ్యమంత్రికి ఒక మెమొరాండ సమర్పించారు .

ఉద్యోగుల కోర్కెల విషయమై తాము ప్రధానితో సంప్రతింపగలమని, ఉద్యోగుల పట్ల సానుభూతి వైఖరితో వ్యవహరించవలసిందిగా ప్రధానిని కోరగలనని ముఖ్యమంత్రి వారికి హామీ నిచ్చారు.

కేంద్రోద్యోగుల నాయకులకు ప్రధాని హామీ

న్యూఢిల్లీ, అక్టోబరు 17— సెప్టెంబర్ 19న సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులను శిక్షించే విషయంలో ప్రభుత్వం ప్రతిష్ఠకోసం ప్రాకులాడదని, అదే విధంగా రక్షసాధించే వైఖరిని కూడా అవలంబించబోదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి నాయకులకు హామీ నిచ్చారు

రేపు సమావేశం కానున్న కేంద్రమంత్రి వర్గం ఈ సమస్యను సానుభూతితోను, ఉదారవైఖరితోను పరిశీలించగలదని కూడా శ్రీమతి గాంధి చెప్పారు.

ప్రధాని ఇంకా ఇలా అన్నారు:

"ఉద్యోగులపై ప్రతీకారచర్యను గైకొనాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. అయితే ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వానికి విధేయులుగా వుండాలి. కొన్ని ప్రాంతాలలో క్రమశిక్షణారాహిత్యం కొనసాగుతున్నది."

ప్రభుత్వోద్యోగుల కోర్కెలు పూర్తిగా అవగాహన చేసుకొనవచ్చునని, అయితే వారి పరిస్థితి ఇతరులకంటే ఎన్నో రెట్లు నిస్సందేహంగా మెరుగుగా వున్నదని, ప్రస్తుతం జాతీయ వేతన వ్యవస్థతో పోల్చిచూస్తే ఇది స్పష్టం కాగలదని ప్రధాని ఉద్ఘాటించారు.

దేశం ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక క్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్నదని, ఏ సమస్యనైనా పరిశీలించే విషయంలో మొత్తం జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పుంచుకొవాలని శ్రీమతి గాంధి వివరించారు.

అవసరాలకు అనుగుణంగా వేతనం అన్న కోర్కెను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించడం జరగరాదని, ఇది కేవలం సమ్మె చేయబోవడమన్న ప్రశ్న కాదని, పనిచేయడానికి ఉద్యోగులు అవలంబించే వైఖరికూడా ఇమిడి వున్నదని ఆమె అన్నారు.

మొత్తం సమస్యను సమగ్రంగా మంత్రివర్గం చర్చించగలదని ప్రధాని తెలియజేశారు.

ఒకటి లేదా రెండు రోజులలో గడువు పూర్తి కానున్న తాత్కాలిక ఉద్యోగులను జారీ చేసిన తొలగింపు నోటీసులను రద్దు చేయాలన్న కోర్కె విషయమై ప్రస్తావించి, ఈ సమస్యను విడిగా పరిశీలించడం సాధ్యం కాదని ప్రధాని స్పష్టం చేశారు.

ప్రధానిని కలుసుకున్న ప్రతినిధి వర్గంలో సంయుక్త కార్యాచరణమండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎమ్. జోషి, ఎస్. ఎమ్. బెనర్జీ, పీటర్ ఆల్వారిస్, బి. కె. నాగ్ చౌదురి, ఎస్. కె. వ్యాస్, ప్రియగుప్తా, డి. ఎల్. జ్ఞానయ్య ప్రభృతు లున్నారు.

ఉద్యోగుల ముఖ్యమైన కోర్కెలగురించి వివరిస్తూ ఒక మెమొరాండంను కూడా ప్రతినిధివర్గం ప్రధానికి సమర్పించడం జరిగింది.

కోర్టులలో వున్న పోలీస్ కేసులను ఉపసంహరించడం, యూనియన్ లను గుర్తింపును పునరుద్ధరించడం, పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపడం, అత్యవసర సర్వీసు నిర్వహణ ఆర్డినెన్సును ఉపసంహరించడం జరగాలని ఆ మెమొరాండంలో వారు కోరారు.

ఉద్యోగుల కోర్కెలను ఆమోదించాలని లేదా వెంటనే మధ్యవర్తిత్వానికి వివేదించాలని కూడా ఆ మెమొరాండంలో ప్రధానికి విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వం ఒక నిర్ణయం గైకొనడంలో జాప్యంజరిగినందునఉద్యోగులలో ముఖ్యంగా తొలగింపబడిన ఉద్యోగులలో ఉద్రిక్తతను, నైరాశ్యాన్ని సృష్టించినదని వారు వివరించారు.

సమ్మెపట్ల ప్రధాని అసంతృప్తి

కొన్ని వ్యక్తిగత కేసుల విషయంలో ప్రధాని సానుభూతితో వున్నారని, అయితే, సమ్మెపట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారని, ప్రధానితో చర్చలు జరిపిన తరువాత ఒక సంయుక్త ప్రకటనలో సంయుక్త కార్యాచరణ మండలి నాయకులు తెలియజేశారు.

లక్షలాది కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఇండ్లలో ఉల్లాసమైన వాతావరణం ఏర్పడడానికి వీలుగా దీపావళికి ముందుగానే తమ విజ్ఞప్తి విషయమై తగు చర్యలు గైకొనాలని వారు ప్రధానికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ జోషి వివరణ

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎట్టి వాగ్దానంచేయలేదని, అయితే తాముచెప్పిన దానిని సానుభూతితో ఆలకించి, సానుభూతిని వ్యక్తంచేశారని శ్రీ జోషి తరువాత పత్రికలవారితో మాట్లాడుతూ తెలియజేశారు.

డిసెంబర్‌లో విరవడిక సమ్మెకు సెప్టెంబర్ 19 సమ్మె నాంది కాదని, ఇదికేవలం అసత్య ప్రచారమని తామే ప్రధానికి స్పష్టంచేసినట్టు శ్రీ జోషి వివరించారు.

అయితే, రేపు కేంద్ర మంత్రివర్గం ఉద్యోగులకు అనుకూలంగా లేని నిర్ణయాన్ని గైకొన్న పక్షంలో తమ కోర్కెలను ఆమోదింపజేయడానికి తగు చర్యలను దేశంలోని అన్ని ట్రేడ్ యూనియన్లు గైకొనగలవని శ్రీ జోషీ హెచ్చరించారు.

హర్యానా కాంగ్రెస్ వ్యవహారాలు

ఉభయ పక్షాల నాయకులతో శ్రీ నిజలింగప్ప చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18— హర్యానా రాష్ట్ర రెండు పక్షాల కాంగ్రెస్ నాయకులు శ్రీ భగవత్‌దయాళ్ శర్మ శ్రీ బన్సీలాల్‌లు విడివిడిగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పను కలుసుకొని. తమ విడి విర్వహణలో కాంగ్రెసు అగ్రనాయకత్వం చెప్పినటు నడుచుకుంటామని అంగీరించారు.

రాష్ట్ర స్థాయిలో ఐకమత్యాన్ని సాధించడానికి శ్రీ నిజలింగప్ప తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. మొన్న సాయంత్రం ఆయన శ్రీ శర్మను, నిన్నటి ఉదయం శ్రీ బన్సీలాల్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

పరస్పరం నిందించుకుంటూ పత్రికా ప్రకటనలు చేయవద్దని ఆయన వారిద్దరికీ సలహా యిచ్చారు.

హైకమాండ్ సూచించేవిఏప్పుడాన్నైనా అంగీకరిస్తామని వారు తెలియజేసినట్టు శ్రీ నిజలింగప్ప తరువాత పత్రికా విలేకరులకు తెలియజేశారు.

వచ్చే కొద్ది రోజులలో హర్యానా వ్యవహారాల బాధ్యత వహిస్తున్న శ్రీ మురార్జీ దేశాయ్‌తో శ్రీ నిజలింగప్ప చర్చలు జరుపుతారు.

ఇంజనీరింగ్ కంపెనీలు లాకౌట్

మద్రాసులో యజమానుల ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 18— సింప్సన్ కంపెనీతో సహా కొన్ని ఇంజనీరింగ్ కంపెనీల యజమానులు విన్న ఉదయం నుంచి తమ కంపెనీలలో లాకౌట్ ప్రకటించారు. కార్మికులు శిక్షణారాహిత్యంగా ప్రవర్తించడమే యిందుకు కారణమని యజమానులు తెలియజేశారు.

దిన పత్రిక "మెయిల్" వంటి ఇంజనీరింగ్ కంపెనీలలో లాకౌట్ ప్రకటించనప్పటికీ కార్మికులు బైఠాయింపు సమ్మెకు పూనుకున్నారు.

లాకౌట్ మూలంగా సుమారు ఎడివేల మంది కార్మికులకు పనిలేకుండా పోతుంది.

కొత్తగూడెం సమితి సర్వసభ్య సమావేశం

కొత్తగూడెం, అక్టోబరు 18— ఖమ్మం జిల్లా కొత్తగూడెం పంచాయతీ సమితి సర్వసభ్యసమావేశం ప్రెసిడెంటు శ్రీ చేకూరి కాశయ్య అధ్యక్షతన మొన్న జరిగింది.

ఖమ్మం జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ శ్రీ జలగం కొండలరావు, జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ భీమారావు, జిల్లా జనసంబంధ శాఖాధికారి శ్రీ వి. ఎస్. సుబ్రహ్మణ్యం, జిల్లా విద్యా శాఖాధికారి, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

వ్యావసాయిక పనులకు నాలుగు వేలు, వన్యమృగ సంరక్షణకై నాలుగు వేల మూడు వందలు, సాంఘిక విద్యా విస్తరణకు రు. 1052లు, రోడ్ల నిర్మాణానికి మూడు వేల నాలుగు వందలు, పాఠశాల భవనాలకు అయిదువేల రూపాయలు మంజూరు చేశారు.

సాంఘిక, శ్రీ. శాఖ సంక్షేమానికి నిర్ణయించిన 30 వేలకు రు. 15 వేలను మంజూరు చేశారు. ప్రభుత్వం మిగిలిన రు. 15 వేలు గ్రాంటు ఇస్తుంది.

బి. డి. ఓ. శ్రీ ఎస్. జనార్దనరావుకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి హరిజనులకై మంచినీటి బావి త్రవ్వకానికి రెండువేల రూపాయలను సమర్పించారు.

తునిలో అక్రమ బియ్యం రవాణా నిరోధం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబర్ 18—ఇల్లి పాయల బస్తాలు, బత్తాయి బుట్టల చాటున రెండు లారీలలో యాభై బస్తాల బియ్యం దొంగ తనంగా అనకాపల్లికి రవాణా జరుగుతూ వుంటే తునివద్ద సివిల్ సప్లయిస్ అధికారులు రాత్రి పది గంటలకు పట్టుకొని స్వాధీనపరచుకొన్నారు.

తుని పోలిసీమరంలో గల ఒక ఇంటిలో అనధికారికంగా నిల్వచేయబడిన 72 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్నారు.

మొత్తం 12 వేల రూపాయలు విలువ గల నిల్వలు దొరికాయి.

ఒలింపిక్స్ పతకాలు

మెక్సికో, అక్టోబర్ 18— ఇక్కడ జరుగుతున్న 19 వ ఒలింపిక్ క్రీడోత్సవాలలో ఇప్పటివరకు వివిధ దేశాలకు లభించిన స్వర్ణ, రజత, కాంస్య పతకాల వివరాలివి:

దేశం	స్వ	ర	కా	మొత్తం
అమెరికా	4	2	2	8
రష్యా	1	1	3	5
బ్రిటన్	1	1	1	3
హంగరీ	2	4	4	10
రుమేనియా	2	1	-	3
జపాన్	1	1	1	3
ఇరాన్	1	1	-	2
కీన్యా	2	3	1	6
ఇథియోపియా	1	1	-	2
బ్రిటన్	1	2	1	4
జమైకా	-	1	-	1
మెక్సికో	-	1	-	1
టునీసియా	1	-	1	2
ఆస్ట్రియా	-	-	1	1
పోలెండు	1	-	5	6
హాలెండు	1	0	0	1
ఆస్ట్రేలియా	1	2	1	4
పశ్చిమ జర్మనీ	1	2	1	4
స్వీడన్	1	1	-	2
జమైకా	-	1	-	1
ఇటలీ	-	-	3	3
చెకోస్లావాకియా	1	-	1	2
ఫ్రాన్స్	2	-	1	3
తూర్పు జర్మనీ	1	1	1	3
నెదర్లాండ్స్	1	-	0	1
గ్రీస్	-	1	-	1
ఫిన్లాండు	-	1	-	1
డెన్మార్క్	-	1	-	1

కరాచీలో కాలేజీలు, స్కూల్స్ మూసివేత

విద్యార్థుల ప్రదర్శనల ఫలితంగా పాక్ ప్రభుత్వం చర్య

కరాచీ, అక్టోబర్ 17 — గత వారం రోజులుగా నగరంలో విద్యార్థులు ప్రదర్శనలు జరుపుతున్న ఫలితంగా కరాచీలో స్కూల్స్‌ను, కాలేజీలను ఈ నెలాఖరు వరకు మూసివేస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

విద్యార్థులు ట్యూషన్ ఫీజు తగ్గించాలని బస్సు చార్జీలు తగ్గించాలని కోరుతూ ప్రదర్శనలు జరుపుతున్నారు. రెండు రోజుల క్రితం ప్రభుత్వం రేడియో భవనాలపైన, రాళ్ళు రువ్వి బస్సుకు నిప్పు పెట్టారు.

జోర్డాన్ భూభాగంలో సంఘర్షణలు

ఇజ్రాయెల్ సేనలు కాల్పులు జరపగా మరి ఇద్దరి మృతి

అమ్మాన్, అక్టోబర్ 17—జోర్డాన్‌లో ఇజ్రాయెల్ సేనలు నిన్న రెండుచోట్ల కాల్పులు జరపగా ఇద్దరు మరణించారని, అయిదుగురు గాయపడినారని సైనిక ప్రతినిధి నేడు ప్రకటించారు.

జోర్డాన్‌లోని ఉత్తర భాగంలో విడామియా వంతెనవద్ద మొదట సంఘర్షణ జరిగినదని, రెండవది జోర్డాన్ ఈశాన్య ప్రాంతంలో జరిగినదని అయిన వివరించారు.

నేటి ఉదయం దాదాపు రెండుగంటల పాటు ఇజ్రాయెల్-జోర్డాన్ సేనలమధ్య భారీ మోర్టార్లతో కాల్పులు జరిగినట్టు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి చెప్పారు.

ఇజ్రాయెల్ సైనికులకు ఎటువంటి నష్టాలు జరగలేదని అయిన పేర్కొన్నారు.

అల్లునిచే మామహత్య

భార్యను తన ఇంటికి పంపనందుకు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 17—తన కుమార్తెను ఆమె భర్త ఇంటికి పంపడానికి నిరాకరించిన వ్యక్తిని, మరి ఇద్దరిని అతని అల్లుడు హత్యచేసిన దారుణ సంఘటన ఒకటి నేడిక్కడకు తెలియవచ్చింది. ఈ దుర్ఘటన గత శనివారంనాడు నెల్లూరు జిల్లా మనుబోలుపురం గ్రామంలో జరిగింది.

కోపోద్రిక్తుడైన అల్లుడు ఎవరికీ కనబడకుండా మామగారింట్లో ప్రవేశించి ఆహారంలో విషం కలిపాడు. ఆ ఆహారం భుజించిన ముగ్గురువ్యక్తులు వెంటనేమరణించారు,

ముక్త్యాల, వేదాద్రిలో పుష్కర స్నానాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జగ్గయ్యపేట, అక్టోబరు 18— నిన్న, మొన్న ముక్త్యాల, వేదాద్రిలో కృష్ణా పుష్కరాల సందర్భంగా వెయ్యి పుణ్యతీర్థాలు స్నానాలు చేశారు.

మొన్న సబ్-కలెక్టర్ శ్రీ పి. వి. రావు, బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ బి. రామకృష్ణారావు, డిప్యూటీ తహశీల్దారు శ్రీ సి. సత్యనారాయణ పుష్కరపర్వాల్లనుముక్త్యాల, వేదాద్రిలో పరిశీలించారు.

మంగళగిరి సమితి కాంగ్రెసు కార్యవర్గం

మంగళగిరి, అక్టోబరు 18— గుంటూరు జిల్లా మంగళగిరి సమితి కాంగ్రెసు కమిటీకి మొన్న ఎ. ఆర్. ఎ శ్రీ డి. సుబ్బారావు సమక్షాన ఎన్నికలు జరిగాయి. యూనిట్ మెంబర్లు, కాంగ్రెసు అధ్యక్షులు సమావేశమై కమిటీకి అధ్యక్షులుగా శ్రీ పోమవరపు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ లోళ్ళ కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శిగా శ్రీ గోలి వీరాంజనేయులు, జాయింటు సెక్రటరీగా శ్రీ భీమిరెడ్డి సాంబశివారెడ్డిని, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా శ్రీయుతులు పాములపాటి గోపిరెడ్డి, జవ్వాది నాగేశ్వరరావు, సింహాద్రి సత్యనారాయణ రెడ్డి, శ్రీ అతుల ధర్మలింగేశ్వరరావు, తియ్యగూర వీరారెడ్డి, రావూరి మల్లికార్జున రావు, గోలి సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఆర్.సి. నెం. 762/68. బి 6

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ

దేశు, మద్ది వగైరా కలప వేలము నోటీసు

ఈ క్రింద సుదహరించిన కలప శ్రీ భద్రాచలం నార్తు డివిజను ఫారెస్టు ఆఫీసరువారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేగాని, భద్రాచలం ప్రభుత్వ కలప డిపోనందు ది. 29—10—68 ఉదయం 11 గంటలకు బహిరంగముగా వేలము చేయబడును.

డిపో : ప్రభుత్వ అమ్మకపు కలప డిపో, భద్రాచలం.

జాతి	కర్రలు	ఘనపు మీటర్లు
దేశు	2850	258 ఘ॥మీ
మూడుజాతి	1100	104 ఘ॥మీ

వేలము పూర్తి వివరములను భద్రాచలం నార్తు డివిజను ఫారెస్టు ఆఫీసరువారి నుండిగాని పొందవచ్చును.

సం॥ ఎస్. చంద్రపాల్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
భద్రాచలం నార్తు డివిజను, భద్రాచలం.

వర్గీకృత ప్రకటనలు

పొందండి

జపాన్ మోడల్ ఆల్‌వరల్డు 3 బ్యాండ్ల ట్రాన్సిస్టరు రు. 10 లకు నెలసరి వాయిదాలపై పొందండి. ధర రు. 265/—లు.
CAPITAL TRADERS (AJV)
P.B. 1477 Delhi-6

తిప్పిపోయినాడు

పేరు: మద్ద లక్ష్మీనారాయణ, వయస్సు 13 సం॥లు ఆలేరు, భువనగిరి వాస్తవ్యుడు హైదరాబాద్, నారాయణగూడ గర్ల్స్ హైస్కూలులో 7 వ తరగతి చదువుచూ మార్చినెలనుంచి కనిపించుటలేదు ముక్కుమీద మచ్చ, దొప్పచెవులు, ఎరుపువర్ణము. గోధుమవర్ణ వెంట్రుకలు. అప్పచెప్పిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

వాయనా ! నీవు వెళ్ళినప్పటి నుంచి మీ అమ్మ బెంగ పెట్టుకొని ప్రాణాపాయస్థితిలో నున్నది. వెంటనే తిరిగి రావలెను.

డా॥ M. యాదగిరి R.M.P.
ఆలేరు, భువనగిరి తా॥ నల్గొండ జిల్లా.

మీర్జాపురంవద్ద రామిలేరుకు వంతెన

జిల్లా అభివృద్ధిమండలికి నూజివీడు సమితిలో సర్పంచ్‌ల అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నూజివీడు, అక్టోబరు 18—

మీర్జాపురంవద్ద రామిలేరుకు వంతెనను కట్టవలసిందిగా మొన్న ఇక్కడ జిల్లా అభివృద్ధి మండలికి పంచాయతీల సర్పంచ్‌లు విజ్ఞప్తి చేశారు

నూజివీడు పంచాయతీ సమితి కార్యాలయంలో కృష్ణా జిల్లా అభివృద్ధి మండలి సమావేశం జరిగినది

సమావేశాన్ని సమితి అధ్యక్షులు శ్రీ అళ్ళ అప్పారావు ప్రారంభిస్తూ నూజివీడులో ఎండ పిలవ కేంద్రాన్ని, పాల పేకరణ కేంద్రాన్ని స్థాపించవలసినదిగా కోరారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు తమ ప్రసంగంలో నాగార్జునసాగర్ కాలువలకు, చిన్నతరహా నీటి వనరులకు సమన్యయానికి అదనపు సహాయం తోపాటు డిపార్టుమెంటువారు ఇచ్చే వివిధ గ్రాంటులను ఎప్పటికప్పుడు ఉపయోగించుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. కొత్తగిరి నెలలో జిల్లా వర్షపాతం మెరుగుగా వున్నదని, తదనుగుణంగా "రబీ" పంటను పండించడానికి అవసరమయిన ఏర్పాట్లు చేయవలెనని, రైతుల వద్దనుంచి దరఖాస్తులు వచ్చిన వెంటనే ఎత్తిపు గోదావరిలో వున్న రిగులను తొలించే ప్రయత్నం చేయగలమని వివరించారు.

నూజివీడు సహకార భూమి తనఖా బ్యాంకి అధ్యక్షులు శ్రీ కె. వి. ఆర్. కొండిరావు ప్రయోగాత్మకంగా ప్రతి గ్రామంలోను బోర్ వేయవలెనని. దీని ఎడబుంచే రైతులకు సబ్సిడీని మంజూరు చేయవలెనని సూచించారు.

పోతురెడ్డిపల్లి, ముక్కొల్లుపాడు, కొత్తపల్లి, రేమల్లి, కాట్రేనిపాడు పంచాయతీల సర్పంచ్‌లు పంచాయతీలకు గ్రాంటులను విడుదల చేయవలెనని, మిర్చికి వెల, మార్కెట్టు సౌకర్యం కల్పించవలెనని. నీటి వనరుల కార్యాలకు మరమ్మతులు జరిపించవలెనని అభ్యర్థించారు.

ఆహార రంగంలో స్వయం సమృద్ధత

కోడూరు సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

కడప, అక్టోబర్ 18— ఆహార రంగంలో స్వయం సమృద్ధతను సాధించేందుకు చిన్నతరహా నీటి పారుదల, గ్రామీణ విద్యుద్దీకరణం మున్నగు అంశాలపై అధికభారం కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘం వక్కాణిస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇటీవల ఉపఎన్నిక సందర్భంలో కోడూరు వచ్చిన ప్పుడు అన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్పటి నుంచి 20 కోట్ల ఎకరాల భూమి సాగుబడి క్రిందకు కొనితేబడినదని, అయినా దేశ అవసరాలు ఇంకా అలానే వున్నాయని, అందుకోసం కావలసిన వితకాలనన్నిటినీ త్వరలో చేపడతామని ఆయన ఉద్ఘాటించారు.

ఈ గాంధి ఉత్సవ సంవత్సరం ముగిసే నాటికి అన్ని గ్రామాలలోను కావలసిన మంచినీటి బావులను త్రవ్వాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని, అందుకు మూడు వందల కోట్లు కావలసి వస్తుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

'సాహితీ వాల్లభ్యము' ఆవిష్కరణోత్సవం

తణుకు, అక్టోబరు 18— "సాహితీ వల్లభ" శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు 63 వ జన్మదినోత్సవం ఎందర్భంగా స్థానిక పాలిటెక్నిక్‌లో 20 వ తేదీ సాయంత్రం మూడు గంటలకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు అధ్యక్షతన జరిగే సభలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ సి. వి. నరసింహారావు "సాహితీ వాల్లభ్యము" గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు.

సభలో సర్వశ్రీ డాక్టరు దివాకర్ల వెంకటావధాని, జంధ్యాల పాపయ్యశాస్త్రి, జమ్మలమడక మాదవభట్టాచార్య, వేదుల సూర్యనారాయణశర్మ ఉపన్యసిస్తారు.

శ్రీ యేలూరిపాటి అనంతరామయ్య "సాహితీవాల్లభ్యము"ను తొలుత పరిచయం చేస్తారు. శ్రీ మధిర భానుమూర్తి సభా పరిచయం చేస్తారు. పెరవలి సమితి అధ్యక్షులు శ్రీ విజదవోలు మృత్యుంజయరావు స్వాగతం పలుకుతారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ తమ్ములను సన్మానిస్తారు.

ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అక్టోబర్ 18 వ తేదీన ప్రారంభోత్సవం చేసిన బ్రిటానియా బిస్కట్ కంపెనీ మద్రాసు ఫ్యాక్టరీ నూతన భవన దృశ్యం

కృష్ణాజిల్లా కాంగ్రెసుకు వివిధ స్థాయిలలో ఎన్నికలు

రాష్ట్ర సంఘంలో 17 మందికి చోటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, అక్టోబరు 18— కృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘానికి సభ్యులుగా ఈ కింది 14 మంది ఎన్నికయినట్టు జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ డి. వెంకటేశ్వర్లు విన్నపాయంత్రం జిల్లా కాంగ్రెసు సంఘం కార్యాలయంలో పేర్లను ప్రకటించారు:

14 సమితులనుంచి

శ్రీయుతులు కళ్యాణం వీరభద్రయ్య, తోటకూర రంగయ్య (చిల్లకల్లు) కాకాని వెంకట సుబ్బయ్య, ఉడుమెడల నాగభూషణం (నందిగామ), పిరాట్ల సూర్యనారాయణ, వసంత నాగేశ్వరరావు (కంచికర్ల), అంబా గోపయ్య, గుడె తిరుపతిరావు (మైలవరం), కె. వి. వి. రాఘవరావు మారేపల్లి సుబ్బారావు (తిరువూరు). గొల్లపల్లి అంజయ్య, చేబ్రోతి వెంకట నాగేశ్వరరావు (విస్సన్నపేట). బి. రామారావు, కలపాల సూర్యప్రకాశరావు (ఉయ్యూరు). పిడికిటి మాధవరావు, కాట్రం పకీర్‌రావు (కంకిపాడు) వి. మల్లికార్జునరెడ్డి, గొట్టిపల్లి కృష్ణారావు (గన్నవరం), వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, కొసరాజు వీరరాఘవరావు (మండవల్లి). నంబూరి రామకృష్ణంరాజు, కోగంటి రాజబాబయ్య (కైకలూరు), మత్తి హనుమంతరావు, ఉప్పులూటుంబయ్య (అవనిగడ్డ), వల్లభనేని గోపాల కోటేశ్వరరావు, అట్లూరి వీరరాఘవయ్య (మోటూరు). గుడివాడ వెంకట గున్నయ్యశెట్టి, ఎం. జి. ఎం. బాకర్ అలీ ఖాన్ (బందరు).

సమితుల కాంగ్రెసు అధ్యక్షులు

దగ్గుపల్లి మధుసూదనరావు(మైలవరం), చెన్నుపాటి శేషగిరిరావు (కంకిపాడు), మురుకుట్ల వెంకటప్పయ్య (తిరువూరు), పెండం సామయ్య (విస్సన్నపేట), వెల్లంకి వేణుగోపాలరావు (ఉయ్యూరు), వేముల పల్లి కోదండరామయ్య (గుడివాడ), వల్లూరి పల్లి శ్రీహరి వెంకట ధరరావు (మండవల్లి), కొటికలపూడి వీరరాఘవస్వామి (కైకలూరు). మూల్పూరి వెంకటేశ్వరరావు(గన్నవరం), మద్దినేని సూర్యనారాయణ (చిల్లకల్లు), కె. ఉమామహేశ్వరరావు (నందిగామ). దమ్మాలపాటి వెంకటప్పయ్య (కంచికర్ల), సిద్దినేని వెంకట సుబ్బారావు (అవనిగడ్డ), నాయిడు నాగేశ్వరరావు. (బందరు).

జిల్లా మాజీ అధ్యక్షులు

శ్రీయుతులు పెదర్ల వెంకటసుబ్బయ్య, (గుంటుపల్లి) తుమ్మల కృష్ణారావు(కొడాలి), నూకల వీరరాఘవయ్య (కనుమోలు), గొట్టిపాటి బ్రహ్మయ్య (ఘంటసాల).

పార్లమెంటు, శాసన సభ్యులు

శ్రీయుతులు కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడు, కె. ఎల్. రావు. యార్లగడ్డ అంకినీడు ప్రసాద్. వేముల కూర్మయ్య. కనుమూరి సోమేశ్వరరావు. పెదిశింగు లక్ష్మణరావు. శ్రీమతి మునుమూరి కస్తూరి దేవి, శ్రీ అడ్డుమిల్లి సూర్యనారాయణ. శ్రీ దనుమోలు వెంకటరావు శ్రీమతి వల్లభనేని కమల కుమారి, శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు.

ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులు

శ్రీయుతులు బండి తిరుపతయ్య, రేపాల బుచ్చిరామ శేషయ్య శ్రేష్ఠి. బొమ్మసాని కృష్ణమూర్తి, పేట బాబయ్య. ఎం. ఆర్. అప్పారావు. అక్కినేని భాస్కరరావు. కాకాని వెంకటరత్నం, జాస్తి వెంకటేశ్వరరావు. పిన్నెంటి పిమిదేశ్వరరావు, ఘంటా కృష్ణమూర్తి, పిన్నపనేని కోటేశ్వరరావు. మాగంటి అంకినీడు, నంబూరి వెంకట నరసింహరాజు, మండలి వెంకటకృష్ణారావు యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహద్దూరి వడ్లాడి రామయ్య, కొండవల్లి కృష్ణారెడ్డి

"రైతులకు ఇచ్చే నోటీసులు చెల్లవు"

ప్రయోగించిన భాష కారణమని విజయవాడ న్యాయవాదుల సంఘ అభిప్రాయం

విజయవాడ, అక్టోబరు 18— విజయవాడ న్యాయవాదుల సంఘంవారు ఇటీవల ఇక్కడ సమావేశపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషపై కొన్ని తీర్మానాలు ఆమోదించారు.

ప్రభుత్వ తెలుగు అనువాద సరళిపైన, ప్రభుత్వంవారు పుట్టించిన తెలుగు స్వరూప స్వభావాలపైన పరిశీలన జరిపేందుకు ఈ న్యాయవాద సంఘంవారు "భాష్యకారులు" అన్నపేరుతో ఒక అధ్యయన బృందాన్ని ఏర్పాటు చేశారు.

ఆ అధ్యయన బృందం సమర్పించిన నివేదికను పరిశీలించి న్యాయవాద సంఘ అధ్యక్షులు శ్రీ బి. వి. కుటుంబరావు ఇలా వ్రాశారు.

"1967వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూమిని సు పెంపుపన్ను చట్టం క్రింద పట్టాదారులకు జారీచేసిన నోటీసులలో వ్రాయబడిన భాష తెలుగుభాషాపదజాలాన్ని మరచిపోయి వ్రాయబడింది. ఆ నోటీసులో భావ అర్థంకాదు.

"అర్థంకాకుండా జారీచేయబడిన నోటీసు చట్టంకింద చెల్లదు. కనుక ఈ న్యాయవాదుల సంఘం అటువంటి నోటీసును ఉపసంహరించి దేశంలో వాడుకలోవున్న తెలుగుభాషలో అమలపరిచిన వలసిందిగా ప్రభుత్వాని కోరుతున్నది.

"రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరచదలచిన "అఖిలభారత సదస్సులాం అనేటి వ్యవహారంలోగాని సరుకులోగాని దోవమారిపోయినది. అందులో ఉపయోగించబడిన భాష సరిఅయిన సంస్కృతం కాదు, హిందీ భాషకు పరి పోవచ్చునుగాని తెలుగా భాషకు పరిపడని భాష అని ఈ సంఘం అభిప్రాయపడింది.

"1952 లో భారత రాష్ట్రాంగాన్ని ప్రభుత్వం తెలుగులో ప్రచురిస్తే ప్రజలకు ఏమీ అర్థంకాక పోయినందువలన ప్రచారంలో లేదన్న సంగతి ఈ న్యాయవాదుల సంఘం గుర్తుకు తెలుస్తున్నది."

ఆకాశవాణి

ఆదివారం అక్టోబర్ 20

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం 6.10 భక్తిరంజని,6.40ఆంగ్లంలోవార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొంబంపసులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30 బొమ్మరిల్లు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 యువవారతి 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు,3.00బాంధవ్యాలుసినిమా సా॥5.55 స్థానికప్రకటనలు, 6.00ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.15 నరకాసుర వధ 6.45 ప్రసంగం 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటసీమలు, 8.00 చిత్రతరంగిణి 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 7.45 స్తుతిమాల, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.00 చిత్రసీమ, 2.15 బాలవినోదం, 3.00 బాంధవ్యాలు సినిమా. సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులోవార్తలు, 7.15 ప్రసంగం, 7.30 చిత్ర సీమ 8.25ఈ మాసపుపాట, 8.30 పాటలు, 9.00 ఆంగ్లంలోవార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 11.30 ఆంగ్లంలో వార్తలు, 11.40 జన గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

మ॥ 2.00 చిత్రవళి, 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంధంగీత్, 2.30 బచ్చోంకేలియే, సా॥ 9.00 చిత్రవళి, 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

406.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.50 వాద్యసంగీతం, 7.30చిత్రగానం, 8.00 మెల్లిత్రై. 10.15 వాయిద్యసంగీతం, 10.55 ఆంగ్లంలో వార్తలు. మ॥12.0 పి. ఎల్. సరస్వతీరాం 12.30 సూర్యకాంతి, 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం, 3.00 మీరుకోరిన పాటలు, 3.30 నాటిక సా॥ 5.30 చిత్రగానం 6.15 కార్యక్రమ వివరణ, 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.45 రేడియో న్యూస్ రీల్, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ప్రసంగం 11.00 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.30 మద్రాసు ఎ వరె, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 మద్రాస్ ఎ వరె, 8.45 ఆటవిడుపు, 9.30 కళారంగం, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు, 2.00 నాటిక సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాసు ఎ వరె, 7.00 తెలుగులోవార్తలు, 7.30 గీతమాలిక, 8.00 మద్రాసుఎవరె 8.45 ఇతర ప్రాంత సంగీతం, 9.00 ఆంగ్లములో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.35 జనగణమన ప్రసార సమాప్తి.

పాలకొల్లులో సహకార చెరకు రైతుల సభ

పాలకొల్లు, అక్టోబరు 18— స్థానిక సహకార చక్కెర ఫ్యాక్టరీ చెరకు రైతుల సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడి చక్కెర ఫ్యాక్టరీ హాలులో సంఘం ప్రెసిడెంటు శ్రీ భూపతిరాజు నారాయణరాజు అధ్యక్షతన జరిగినది.

సమావేశంలో శ్రీ కలిదిండి సత్యనారాయణ రాజు ఢిల్లీలో చెరకు రైతుల రాయబారం, ప్రభుత్వం అభిప్రాయాలను వివరించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ దాట్ల బలరామరాజు, శాసన సభ్యుడు శ్రీ కలిదిండి విజయ నరసింహరాజు, శ్రీ పెన్మెత్స సుబ్బరాజు, శ్రీ కంతుప్రసాద్ జనార్దనరావు తదితర పెద్దలు ప్రసంగించారు.

బన్ను చెరకు రేటు రు 125 లుగా ఫ్యాక్టరీవారు చెల్లిస్తేనే, ఫ్యాక్టరికి తోలగలమని అందుకు ఫ్యాక్టరీ డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు శ్రీ కలిదిండి విజయనరసింహరాజు డైరెక్టరు శ్రీ దాట్ల బలరామరాజు ప్రభుత్వం వారితో సంప్రతించి కృషిచేయవలెనని కోరుతూ తీర్మానించారు.

జిల్లా కలెక్టర్ మార్చినెల 31 వ తేదీ నాటికి కాలువలను మరమ్మతులు నిమిత్తం మూసివేస్తామని ప్రకటించారని, ఇందు వల్ల రైతులు కోట్లాది రూపాయలు నష్టపోతారని, కనుక ఆ అభిప్రాయాన్ని మార్చుకోవలెనని కోరుతూ తీర్మానించారు.

ఆత్రేయపురంలో ప్రధానోపాధ్యాయునికి సన్మానం

ఆత్రేయపురం, అక్టోబరు 18— తూర్పు గోదావరి జిల్లా ఆత్రేయపురంలో మహాత్మా గాంధి హయ్యర్ సెకండరీ పాఠశాల పాలక వర్గంవారు 28 సంవత్సరాల సర్వీసు, 18 సంవత్సరాలు ప్రధానోపాధ్యాయ పదవిని నిర్వహించి అందరి ప్రేమాదరాలను చూరగొన్న శ్రీ పి. వి. రాఘవాచార్యను మొన్న సన్మానించారు.

సభకు శ్రీ అయ్యగారి సుబ్బారావు అధ్యక్షత వహించారు. కమిటీ అధ్యక్షులు ముదునూరి నాగరాజు శ్రీ ఆచార్యులను సత్కరించారు. పాలకవర్గం వారి తరపున విద్వాన్ బొడుసు శ్రీరాములు వీడ్కోలు పద్యాలు పఠించారు. శ్రీ తణుకు రామారావు పాఠశాల ప్రస్తుత పాలకవర్గ సభ్యులకు కొత్త ప్రధానోపాధ్యాయులు శ్రీ జాదేపల్లి సుబ్బారావుకు స్వాగతం పలికారు.

శ్రీ ఎ. రామప్రసాద్, శ్రీ కె. రాఘవేంద్రబాబు ప్రశంసా వచనాలను సమర్పించారు. శ్రీ ఎస్. వి. నరసింహారావు పాఠశాల సత్సంప్రదాయాలను, శ్రీ రాఘవాచార్యులు శక్తి సామర్థ్యాలను ప్రశంసించారు. శ్రీ పోదూరి సత్యనారాయణ శ్రీ ఆచార్యులుపట్ల తమ భక్తి విశ్వాసాలను ప్రకటించారు. శ్రీ కె. రామమోహనరావు వందన సమర్పణం చేశారు.

చిత్తూరుజిల్లా రచయితల ప్రథమ మహాసభలు

మూడు రోజులు విజయవంతంగా నిర్వహణ

చిత్తూరు, అక్టోబరు 18— స్థానిక శ్రీరామ విలాస సభా భవనంలో మూడు రోజులపాటు చిత్తూరు జిల్లా రచయితల మహాసభలు విజయవంతంగా జరిగాయి. జిల్లా నలుమూలలనుంచి 75 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. మద్రాసు, మైసూరు నుంచికూడా ప్రతినిధులు వచ్చారు. దీని హుస్సూరు శాసనసభ్యులు శ్రీ కె. ఎస్. కోదండరామయ్య ఒకరు.

సభలు యువరచయితలలో నూతనోత్తేజాన్ని, సందడినాన్ని కలిగించాయని పలువురు భావిస్తున్నారు.

ప్రారంభోత్సవానికి శ్రీ ఆర్. బి. రామకృష్ణం రాజు అధ్యక్షత వహించారు. "సరస్వతీ పుత్ర" శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు ప్రారంభోపన్యాసం కావించారు. మహాసభల కన్వీనరు శ్రీ ఎస్. మునిసుందరం నివేదికను సమర్పించారు.

"పరిపాలనా, బోధన భాషగా తెలుగు" అనే చర్చకు ఆచార్య జి. ఎస్. రెడ్డి "సాహిత్య విమర్శ — దాని స్థానం" అన్నచర్చకు శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం, "ప్రజా సామాన్యం-మితనాస్తిక్య" అనే చర్చకు శ్రీ కె. రామకృష్ణ, "నేటి రచయిత—అతని సమస్య" అనే చర్చకు శ్రీ వల్లంపాటి వెంకటసుబ్బయ్య, కథాసాహిత్యం చర్చకు శ్రీ మదురాంతకం రాజారాం, ఆధునిక కవితకు శ్రీ నూతలపాటి గంగాధరం కన్వీనర్లుగావుండి మూడు పూటల చర్చలను జరిపి నివేదికలను తయారుచేశారు.

శ్రీ వి. రఘునాథరెడ్డి రచించిన "ఎర్రపడుచు" కావ్యావిష్కరణ శ్రీ తిరుమల రామచంద్ర అధ్యక్షతన జరిగినది. శ్రీ వానిలి వెంకటరత్నశ్రీనరసింహారావు, శ్రీ వి. వెంకటసుబ్బయ్య, శ్రీ నాగిరెడ్డి కావ్యసమీక్ష కావించారు. కవి సన్మానించారు.

రాత్రికి జరిగిన అవధాన సమావేశానికి శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ గౌరిపెద్ది అవధానం చేశారు.

పద్మనాభ శ్రీ బూదూరు రామానుజులు రెడ్డి అధ్యక్షతన శ్రీ పుట్టపర్తి "జనకిలు రామాయణం" కావ్యగానం చేశారు. వెంటనే సారస్వత సభ శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం అధ్యక్షతన జరిగినది. "పాండురంగ మహాత్మ్యం" గురించి శ్రీ రామసుబ్బకర్చనవలాసాహిత్యంగురించి శ్రీమతి కె. రాజలక్ష్మి ప్రసంగించారు. రాత్రికి జరిగిన కవి సమ్మేళనానికి శ్రీ ఆంధ్ర అధ్యక్షత వహించారు. 25 మంది కవులు తమ రచనలను వినిపించారు.

మూడవ రోజు మధ్యాహ్నం శ్రీ మదర్శనం ఆధ్వర్యాన వివిధ విషయాల గురించి జరిగిన గోష్ఠులు నివేదికలను రచించినట్లు మహాసభను సమర్పించారు.

రాత్రి జరిగిన ముగింపు సమావేశానికి శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డి అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ టి.ఎస్. నాగిరెడ్డి, శ్రీ శ్రీరాములురెడ్డిని సన్మానించారు, సభలో శ్రీయుతులు మదర్శనం, మదురాంతకం రాజారాం, అప్పిరెడ్డి, కె. ఎస్. కోండ రామయ్య, బూదూరు రామానుజులురెడ్డికి మహాసభల పారితోషికం సన్మానం చేసినది

సమావేశ కర్తలు సర్వశ్రీ పి. రాజగోపాలనాయుడు, పి. రామలింగారెడ్డి, కె. రామస్వామిఅయ్యంగారు మూడురోజుల సభల నిర్వహణ విజయవంతం కావడానికి విశేషంగా కృషిసల్పి ప్రశంసాపాత్రులయారు.

సూజివీడు సమితి సమావేశం

నూజివీడు, అక్టోబరు 18— పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం మొన్న ప్రెసిడెంటు శ్రీ అళ్ళ అప్పారావు అధ్యక్షతన జరిగినది.

నూజివీడు తాలూకాకు చెందిన అనుగ్రహాలలో "పాలసేకరణ కేంద్రాలను" నెలకొల్పవలసినదిగా మిల్కు ప్రాజెక్టు కమిషనరును వీరు కోరారు.

వ్యవసాయానికి ఉపయోగించే చెరువు లోతట్టు ప్రదేశాలలో ప్రభుత్వ ఖర్చుతో దోరిగులు వేయించవలెనని సమావేశం సూచించినది.

రైతుసంఘం కార్యవర్గం

ఏలూరు, అక్టోబరు 18— పశ్చిమ గోదావరి జిల్లా రైతు సంఘం త్రయిసీజన్ సెమ్ము వ్యతిరేక కార్యనిర్వాహకవర్గ సమావేశం 20వ తేదీన తాడేపల్లిగూడెం గ్రామపంచాయతీ సంఘ భవనంలో శ్రీ దంటులూరి రామరాజు అధ్యక్షతన జరుగుతుంది.



కేపిటానో
రూ. 14.95

సి.ఎస్.సి.
నుండి పండుగ కానుకలు

కరోనా సాపు కం.లి. 221, దాదాబాయ్ నౌరోజి రోడ్, బొంబాయి—1.

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు

ఈ క్రింద ఉపహరించిన పనులకు 1968 అక్టోబరు 26 వరకు క్రింద పంతకం చేసినవారిచే సీలు వేయబడిన బహిరంగపు టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు	రమారమి ప్రమాణం	ఎర్నెస్టు సొమ్ము
1.	అనిపాదాద్‌రోడ్డు రాయల్లివాడవద్ద 22.5 ఎమ్. 3 టి. పి. మధ్య ట్రాక్ పొడవునా 50 మి మీ. (2") కొలతగల చేతితోగాని, యంత్రాలతోగాని పగులగొట్టబడిన రాళ్ళను రైల్వే గ్రౌండుకు సప్లయిచేసి ప్రోగులు చేయుట.	1722 M 3	646
2.	టి పి.మధ్య 22.5 ఎమ్. 3 వద్ద రేయల్లివాడ—రేచ్చి మధ్య ట్రాక్ పొడవునా 50 మి మీ. (2") సైజుగల చేతితో లేక యంత్రాలతో పగులగొట్టిన రాళ్ళను రైల్వే గ్రౌండుకు సప్లయిచేసి ప్రోగుపెట్టుట.	1657 M 3	622
3.	టి పి మధ్య 18 0 ఎమ్. 3 వద్ద రేచ్చి—బెల్లంపల్లిమధ్య ట్రాక్ పొడవునా 50 మి మీ. (2") సైజుగల చేతితో లేక యంత్రంతో పగులగొట్టబడిన రాళ్ళను రైల్వే గ్రౌండుకు సప్లయి చేయుట. ప్రోగు పెట్టుట.	2832 M 3	1062
4.	టి.పి మధ్య 27 ఎమ్. 3 వద్ద ఆలేరు—జనగాం మధ్య ట్రాక్ పొడవున 50 మి మీ (2") సైజుగల చేతితో లేక యంత్రాలతో పగులగొట్టబడిన రాళ్ళను రైల్వే గ్రౌండుకు సప్లయిచేసి ప్రోగులు పెట్టుట.	5663 M 3	2124
5.	టి పి.మధ్య 70 8 ఎమ్ 3 వద్ద కొత్తపల్లి—రాఘవపురంల మధ్య 277 713 కిలోమీటర్ల నుంచి 287.713 కిలోమీటర్ల వరకుగల ట్రాక్ పొడవున 2" సైజుగల రాళ్ళను సప్లయిచేసి ప్రోగులు పెట్టుట.	10,620 M 3	3982

టెండరు పారాలు ఈ క్రింద సంతకము చేసినవారి ఆఫీసునుంచి పారమానకు రె

రాష్ట్రంలో నిషా సంఘం కృషి

అయిదు నెలలలో 27 లక్షల విలువగల దొంగ నిల్వల స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" వతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18 — అక్రమంగా విలవచేసి దొంగ వాటుగా పొరుగు రాష్ట్రాలకు తరలిస్తున్న సందర్భంలో నిషా శాఖ అధికారులు వశపర్చుకొన్న ఆహార దాన్యాలలో లక్ష 53 వేల రూపాయల విలువ గల వరుకు గత మాసంలో ప్రభుత్వ స్వాధీనమైనది.

ఈ సందర్భంగా నేరాలతో సంబంధం కలిగిన వారికి విచారణ జరిపి శిక్షలు వేయడం జరిగింది.

రోగత పోలీసుశాఖ ఆధ్వర్యంలో వుండి గత మే మాసంలో పౌర సరఫరాల శాఖకు బదిలీ అయి "విజిలెన్స్ సెల్"గా పునర్నిర్మితమైన ఈ విభాగం తమ కార్యకలాపాలను తీవ్రతరం చేసింది.

గత అయిదు మాసాలలోను ఈ విభాగం వారు 26 లక్షల 70 వేల రూపాయల విలువ గల ఆహార దాన్యాలను నేరస్తుల నుంచి స్వాధీనపరచుకొన్నారు. ఈ అయిదు మాసాలలో అరెస్టయిన ఎనిమిది వందలమందిలో పీడువందల మంది గత మూడునెలలలో పట్టుబడ్డవారు. వీరిలో నాలుగువందలమందివి అంతర్రాష్ట్ర ఆహార దాన్యాల దొంగ రవాణా పాలిస్తుండగా పట్టుకొన్నారు.

ఇదికాక దొంగ రవాణాకు వనోగిస్తున్నందుకు తాము స్వాధీనపరచుకొన్న వాహనాలు, ఇంతువుల విలువ సుమారు మూడు కోటల లక్షలు వుండగలదని నిషా సంఘం రాష్ట్ర అధికారి శ్రీ జి. గురునాథరావు చెప్పారు.

దొంగ రవాణాకు వనోగిస్తున్న అయిదు లారీలను, రెండు బస్సులను ఒక వ్యాన్‌ను 32 గాడిదలు, 21 గుర్రాలను, పదకొండు పైకిళ్ళను అధికారులు స్వాధీన పరచుకొన్నారు.

ఒక్క సెప్టెంబరు నెలలోనే ఈ విభాగం వారు ఏడు లక్షల 18 వేల రూపాయల విలువగల ఆహారధాన్యాలను స్వాధీన పరచుకున్నారు. గత సంవత్సరం జులై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో స్వాధీనపరచుకొన్న ధాన్యాలు మూడున్నర లక్షలు కూడా మించకపోవడం ఈ సందర్భంలో గమనార్హం.

గతమాసం గుంటూరుజిల్లా రేపల్లెలో జరిపిన ఒక దాడిలో లక్షరూపాయల విలువ గల ఆహారధాన్యాలు పట్టుకొనడం జరిగింది.

యువకుడు, ఉత్సాహవంతుడు అయిన శ్రీ జి. గురునాథరావు సూపరింటెండెంటుగా నియమితులయిన అనంతరం ఈవిభాగం చాలా గణనీయమైన పనిచేసి ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచింది.

ఈశాఖ అధికారులు వర్తకులను, మిల్లు యజమానులను వేధిస్తున్నట్టు వచ్చిన ఆరోపణల గురించి ప్రస్తావించగా అలా జరిగినట్టు ఫిర్యాదులు రాలేదని అట్టి ఫిర్యాదులు వచ్చిన పక్షంలో తాము నిష్పక్షపాతంగా విచారించగలమని శ్రీ గురునాథరావు అన్నారు. ఇట్టి దుష్ప్రచారాన్ని విశ్వసించవలదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మద్రాసులో విద్యార్థుల ప్రదర్శన

మద్రాసు, అక్టోబర్ 18 — స్థానిక త్యాగరాయ కళాశాలకు చెందిన నాలుగు వందలమంది విద్యార్థులు కొందరు ప్రజలు విద్యార్థులను కొట్టారని ఆరోపిస్తూ రాష్ట్ర సచివాలయం వద్దకు ఊరేగింపుగా వెళ్ళి తమ నిరసన తెలియజేశారు.

వారు విద్యామంత్రి శ్రీ వి. ఆర్. నెడుంజెళియన్‌ను కలుసుకుని విద్యార్థులు ప్రయాణిస్తున్న ఒక ప్రత్యేక బస్సును విద్యార్థులకు, బస్సు నిబ్బందికి వచ్చిన తగాదా మూలంగా మధ్యలో ఆపి, కొంత మంది విద్యార్థులను తీవ్రంగా కొట్టారని చెప్పారు. నలుగురు విద్యార్థులు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందినట్టు కూడా వారు చెప్పారు.

ఈ విషయం తాను పరిశీలించగలనని మంత్రి చెప్పడంతో విద్యార్థులు శాంతించి వెళ్ళిపోయారు.

క్రీడాభిరామం

ఒలింపిక్ క్రీడలు

స్పెయిన్‌పై హాకీలో ఇండియా విజయం

— 'ఎ' పూల్‌లో ద్వితీయ స్థానం

మెక్సికో సిటీ, అక్టోబర్ 18 —

మెక్సికో ఒలింపిక్స్ హాకీ గ్రూప్ "ఎ" పోటీలలో ఇండియా స్పెయిన్ జట్టును ఓడించి "పూల్"లో ద్వితీయస్థానం ఆక్రమించింది.

ఇండియాకు ఆరు పాయింట్లు రాగా న్యూజిలాండ్‌కు ఏడు పాయింట్లు లభించాయి.

రెండు జట్లమధ్య పోటీ అతి తీవ్ర స్థాయిలో రిగింది. ఆట ప్రథమార్థంలో భారతీయ ఆటగాడు ప్రీతిపాల్ సింగ్ చేసిన ఒక్క గోలు విజయం దక్కించిపెట్టింది.

ఇండియా ఒక్కగోలు చేయగా స్పెయిన్ ఏమీ చేయలేకపోయింది.

ఇండియాతోబాటు తూర్పు జర్మనీకి కూడా ఆరుపాయింట్లు లభించినా కనిష్ఠ సగటు గోల్సు సంఖ్యలో చేసినందున గ్రూప్‌లో తృతీయస్థానం ఆక్రమించింది.

స్పెయిన్ ఆక్షేపణ

నిర్ణీతమైన గడువుకు ముందుగానే ఆట ఆగిపోయిందని స్పెయిన్ ఆక్షేపణ తెలియజేసింది

అంపైర్లవద్ద నున్న గడియారాలు వేర్వేరు టైములను సూచించగా ఒక అంపైరు ఆట ముగిసినట్లు ప్రకటించాడని అందువలన ఆట అసంపూర్ణంగా జరిగిందని స్పెయిన్ ఆరోపించింది.

అయితే సమాలోచనలు జరిపిన అనంతరం తన ఆక్షేపణను స్పెయిన్ ఉపసంహరించుకున్నారు.

"బి" గ్రూప్‌లో పాకిస్తాన్ ఆధిక్యత

ఆర్జెంటైనాను పాకిస్తాన్ అయిదు గోల్సు చేసి ఓడించింది, ఆర్జెంటైనా ఒక్క గోలు కూడా చేయలేకపోయింది.

ఈ విజయంతో పాకిస్తాన్‌కు ఎనిమిది పాయింట్లు లభించగా గ్రూప్ "బి"లో అగ్రగామి అయింది.

వివిధ దేశాలకు పతకాలు

ఎనిమిది సంవత్సరాల నుంచి ఎవరూ అధిగమించకుండా వున్న ట్రిపిల్ జంప్ రికార్డును నిన్న ఇక్కడ పోటీలలో నాలుగు సార్లు అధిగమించడం జరిగింది.

రష్యాకు చెందిన విక్టర్ సనీవ్ 57 అడుగుల ముప్పాతిక అంగుళం దూకి రికార్డును సృష్టించి స్వర్ణ పతకం పొందాడు.

బ్రెజిల్‌కు చెందిన నెల్సన్ ప్రుడెన్సియో 17.27 మీటర్లు దూకి రజత పతకం సాధించాడు. అయితే సనీవ్ రికార్డు సృష్టించడానికి ముందుగా ప్రుడెన్సియో దూకిందే ప్రపంచ రికార్డు అయింది.

అంతకు ముందుగా ఇటలీకి చెందిన గ్యుసెపె జనెట్టెల్ 17.22 మీటర్లు దూకగా ప్రపంచ రికార్డు అయిందనుకున్నారుగాని ప్రుడెన్సియో సృష్టించిన రికార్డు ముందు ద్వితీయమైంది. దీనితో జనెట్టెల్ తృతీయ స్థానం పొంది కాంస్య పతకం సాధించాడు.

ప్రపంచ రికార్డు 17.03 మీటర్లు (55 అడుగుల పదిన్నర అంగుళాలు) పురుషుల లాంగ్ జంప్ పరుగు పందెంలో హామర్ త్రో, 110 మీటర్ల హర్డిల్స్, ఫ్రీ 200 మీటర్లలో కూడా ఒలింపిక్ పాత రికార్డులు పడిపోయాయి.

50 కిలో మీటర్ల నడక పందెంలో తూర్పు జర్మనీకి చెందిన క్రిస్టవర్ హోనె స్వర్ణ పతకం గెల్చాడు. హంగరికి చెందిన అనటాల్ కిస్ రజత పతకం, అమెరికాకు చెందిన లారీ యంగ్ కాంస్య పతకం పొందాడు.

పురుషుల ప్రీ స్టయిల్ పందెంలో రిలే ఈత పోటీలో అమెరికా స్వర్ణ పతకాన్ని, రష్యా రజత పతకాన్ని, ఆస్ట్రేలియా కాంస్య పతకాన్ని పొందాయి.

లైట్ హెవి వెయిట్‌లిఫ్టింగ్‌లో రష్యాకు చెందిన బోరిస్ సెలిట్‌స్కీ బంగారు పతకం పొందాడు.

విలేకరులపై దౌష్ట్యం

నిన్న జరిగిన క్రీడలన్నిటి మెక్సికోకుచెందిన ఆర్సిమెన్ అనే ఆటగాడు విలేకరులపై కలియబడడంతో పరిస్థితి వ్యత్యస్తమైనాయి.

ఆటలలో హతాశుడై ఒర్సిమెన్ విలేకరులు తనకు తగినంత ప్రాచుర్యమీయలేదన్న కోపంతో ఒక మెక్సికన్ విలేకరిపై కలియబడ్డాడు.

విలేకరులందరు ఈ ఆకస్మిక పంచుటనపై దిగ్భ్రమచెందగా అక్కడివున్న అధికారులు ఆ దుండగం చేసిన క్రీడాకారుని వదలిందారు.

ప్రశాంత పరిస్థితికి మెక్సికో విద్యార్థి విప్లవ సంఘం నిర్ణయం

ఒలింపిక్ క్రీడలు ప్రారంభమైన నాటి నుంచి ఎటువంటి దర్యలకు పూనుకోక ప్రశాంతంగా వున్న మెక్సికన్ విప్లవవిద్యార్థుల సంఘం అక్టోబరు 27తో ఒలింపిక్ క్రీడలు ముగిసేవరకు ఎటువంటి సమావేశాలు జరుపరాదని నిశ్చయించుకొన్నట్టుగా ప్రకటించింది.

అయితే ఒలింపిక్స్ అయిపోయిన వెంటనే సమ్మె కొనసాగించాలా లేదా అన్న విషయంపై నిర్ణయం చేయడానికి సమావేశం జరుగగలదని తెలుస్తున్నది. ఈ లోపుగా సమ్మెకు పూర్తి మద్దతు ఇవ్వవలసిందిగా కోరుతూ విద్యార్థి సంఘం నాయకులు ప్రయత్నిస్తున్నారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ జనరల్ మేనేజర్ శ్రీ కె. టి. పతారావాలా అక్టోబర్ 18 న తేదీన మాట్లాడుతూ తమ సంస్థ విదేశ మారక ద్రవ్యం సంపాదనను ఈ సంవత్సరం 430 లక్షలనుంచి 689 లక్షల వరకు పెరిగినట్టు తెలియజేశారు.

మొయిన్ ఉద్దౌలా క్రికెట్ సెమీఫైనల్స్

బండోర్కర్ జట్టు స్కోరు 7 వికెట్లకు 460

హైదరాబాద్, అక్టోబర్ 18 — ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలలో హైదరాబాద్ బ్లూస్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో చేసిన 157 పరుగులకు సమాధానంగా బండోర్కర్ జట్టు నిన్న ఆట ముగిసేసరికి ఏడు వికెట్ నష్టానికి 460 పరుగులు చేసింది

విజయ్ మంజ్రేకర్ 109పరుగులు, బాపు నడ్కర్ని 120 పరుగులు చేశారు.

ఈ స్కోరుతో మొయిన్ ఉద్దౌలా ఇన్విటేషన్ గోల్డ్‌కప్ పోటీలో బండోర్కర్ జట్టు చేరగలదని నిర్ధారణ అయింది.

అంతర్ విశ్వవిద్యాలయం ఈత పోటీ ఫలితాలు

జైపూర్, అక్టోబర్ 18 — అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయం మహిళల ఈత పోటీల ఛాంపియన్‌షిప్ రాజస్థాన్‌కు దక్కింది

కలకత్తా రన్నర్స్‌గా వచ్చింది.

పురుషుల ఛాంపియన్‌షిప్ కలకత్తాకు రాగా పంజాబ్ రన్నర్స్‌గా వచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వాలచే రాఫిల్ నిర్వహణ

కేంద్రం అనుమతి అక్కరలేదని మద్రాసు న్యాయమంత్రి అభిప్రాయం

మద్రాసు, అక్టోబర్ 18 — రాష్ట్ర ప్రభుత్వాలు రాఫిల్స్ నిర్వహించడానికి కేంద్రం అనుమతి తీసుకొనవలసిన అవసరంలేదని మద్రాసు న్యాయమంత్రి శ్రీ ఎన్. మాధవన్ ఎతికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

"రాఫిల్స్ నిర్వహణకు క్రమబద్ధంచేయడానికి, అవసరమైతే రాష్ట్రాలను రాఫిల్స్ నిర్వహించకుండా ఆపడానికి కేంద్రానికి అధికారం వున్నది. అయితే కేంద్రంనుంచి చట్టబద్ధమైన అధికారం పొందకుండా రాష్ట్ర ప్రభుత్వాలు రాఫిల్స్ నిర్వహించకూడదని చెప్పడానికి వీలుకాదు ఇది రాజ్యాంగానికి సరిఅయిన వ్యాఖ్యానం కాదోడు" అని ఆయన చెప్పారు.

రాఫిల్స్ నిర్వహణ ఒక వ్యాపారం వంటిది కనుక ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛ వున్నది అని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రాఫిల్ నిర్వహించడానికి కేంద్రం అనుమతిని ఒక పర్యాయలర్‌ద్వారా తెలియజేసినట్టు ఆయన వెల్లడించారు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబరు 18 —

వెండి 1 కిలోగ్రాము	560.00
10 గ్రాములు	5.70
కొబ్బరికాయలు (1000)	
విజయవాడలో	400.00
పాలకొల్లులో	390.00
అమలాపురంలో	370.00
ధాన్యం (కొత్తవి)	
అక్కుబ్లి	51.00
నెంబర్లు	—
బియ్యం (కొత్తవి)	
అక్కుబ్లి	105.00
నెంబర్లు	120.00
ఆపరాలు	
కందులు	110.00
మినుములు	120.00
పెసలు	106.00
శనగలు	95.00
వేరుశనగ నూనె	372.00

మద్రాసు

మద్రాసు, అక్టోబరు 18 —

(ఓపెనింగ్)

వేరుశనగపప్పు	145.00
వేరుశనగ నూనె	355.00
వేరుశనగ పిండి	43.00
ఆముదం నూనె	275.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, అక్టోబర్ 18 —

శ్రీ కె. జయప్రకాష్ రామ్ అండ్ కంపెనీ వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్ : నెం. (43989)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	100.00	110.00
దప్పి జొన్నలు	60.00	75.00
పచ్చ జొన్నలు	75.00	82.00
పసుపు	390.00	425.00
కందులు	118.00	120.00
చిన్న కందులు	100.00	110.00
పెద్ద కందులు	115.00	120.00
పెసలు	108.00	112.00
మినుములు	100.00	105.00
శనగలు	90.00	95.00
ఉలవలు (నల్లవి)	100.00	110.00
బెల్లం	145.00	170.00
నువ్వులు	65.00	75.00
తైదులు	66.00	68.00
మొక్క జొన్నలు	55.00	56.00
మిరపకాయలు	190.00	230.00
చింతపండు	110.00	170.00
ఉల్లిగడ్డలు	54.00	60.00
గోధుమలు (షర్బతి	135.00	140.00
మక్క గోధుమలు	—	—
కుసుమలు	85.00	90.00
నువ్వులు	170.00	200.00
ఇలాతిపలుకులు(పెద్దవి)	200.00	205.00
ఆముదాలు	108.00	110.00
ప్రత్తి గింజలు	65.00	180.00
పెద్ద కందిపప్పు	110.00	163.00
చిన్న కందిపప్పు	145.00	150.00
మినప్పప్పు	150.00	235.00
పెసరపప్పు	148.00	150.00
శనగపప్పు	110.00	112.00
పిరిశనగ పప్పు	140.00	162.00
ధనియాలు	80.00	100.00
ఇలాతికాయ (కొత్తది)	44.00	50.00



విజయవాడ, శ్రీ సరస్వతి టాకీస్ నిత్య కోజా ఆటలు - ఉ॥ 9, మ॥ 2, సా॥ 6, రా॥ 10, అర్ధరాత్రి 1-30 గం॥లకు



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao.